# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,116 | పేజీలు -12 | ఆదివారం - 22 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com


విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

## తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాం



- ఏఐ వినియోగం, నియంత్రణ తదితరాల కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం
- కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలి

న్యూఢిల్లీ: ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని సూచించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మిగతా.. 2లో

## అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు



- ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను సందర్శించిన హరీశ్ రావు
- తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్
- రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్

### ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

# న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం




- ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం
- సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన
- ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు
- ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ మిగతా.. 2లో

## పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు.. కమిటీని నియమించిన కేంద్రం



ప్రధాని మాజీ ప్రధాన శాస్త్రీయ సలహాదారు విజయరాఘవన్ నేతృత్వంలో విచారణ

గత నెలలో విఫలమైన రాకెట్ ప్రయోగంపై దర్యాప్తు

## ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్




- భారత్ మండపంలో యూత్ కాంగ్రెస్ షర్ట్‌లెస్ నిరసన
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన కార్యకర్తలు
- నిరసనను సమర్థించుకుంటూ చొక్కాలేని గాంధీజీ ఫొటోతో పోస్ట్

## పరీక్షలు ఉన్నాయని

# ఆందోళన వద్దు

## ఇంటర్ విద్యార్థులకు కవిత సూచన

- ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచన
- పరీక్షలు బాగా రాయలేనననే ఆందోళన వద్దన్న కవిత
- పరీక్షలు అనేవి పూర్తి జీవితంలో చిన్న అంశమని వ్యాఖ్య



హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. మిగతా.. 2లో

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి

# తిరగడం దారుణం



- ఇలాంటి పనులు దేశ ప్రతిష్టకు నష్టం కలిగిస్తాయని వ్యాఖ్య
- టెక్నాలజీని ప్రజల మేలు కోసమే వినియోగిస్తామన్న ముఖ్యమంత్రి
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో మిగతా.. 2లో

## భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

### బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం



2014లో ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ

ఫిర్యాదు చేసిన ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్

### కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

# కేవలం మెరిట్ లిస్టే

" మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు



- జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు
- ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు
- కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉంది
- వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదు

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

# దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం



- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై మిగతా.. 2లో

## ఈ నెల 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు..

నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు



- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్
- క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన
- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

## ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానం

- దేశంలో ఏ రాష్ట్రం ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం
- ఘన వ్యర్థాల సేకరణ కోసం స్వచ్ఛ రథాన్ని, ఈ-ఆటోలను ప్రారంభించిన చంద్రబాబు
- ప్రజలకు మెరుగైన జీవనం అందిస్తామని హామీ
- 561 స్వయం సహాయక సంఘాలకు రూ. 100.14 కోట్ల చెక్కు అందజేత



అమరావతి: సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఏ రాష్ట్రం కూడా ఏపీకి దరిదాపుల్లో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాము ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర మిగతా.. 2లో

## పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు..

# కమిటీని నియమించిన కేంద్రం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం కావడంపై కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విశ్లేషణ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధానికి గతంలో ముఖ్య శాస్త్రీయ సలహాదారుగా పనిచేసిన కె. విజయరాఘవన్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ కో-ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ ఏడాది జనవరి 12న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. అయితే, మూడో దశ సాలిడ్ మోటారులో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం విఫలమైంది. ఈ ఘటనలో డీఆర్‌డీఓకు చెందిన కీలకమైన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు మొత్తం 16 ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరలేదు. పీఎస్ఎల్వీ రాకెట్ వరుసగా రెండోసారి విఫలం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. గతంలో 2025 మే నెలలో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 కూడా దాదాపు ఇలాంటి కారణాలతోనే విఫలమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా వైఫల్యంపై దర్యాప్తునకు ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులు ఇప్పటికే శ్రీహరికోటలోని షార్ కేంద్రాన్ని, తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌ను సందర్శించి విచారణ ప్రారంభించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో చేపట్టే ప్రయోగాలపై ఇస్రో నిర్ణయం తీసుకోనుంది.

# భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

ఢిల్లీ: 2014 నాటి పరువు నష్టం కేసులో మహారాష్ట్రలోని భివాండి కోర్టులో లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆరెస్సెస్‌పై నాడు చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనపై మహారాష్ట్రలో కేసు నమోదైంది. ఈ కేసుపై కోర్టులో జరిగిన విచారణకు రాహుల్ గాంధీ ఈరోజు హాజరుకాగా, బెయిల్ లభించింది. 2014 లోక్ సభ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని అన్నారు. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆరెస్సెస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్ కోర్టులో ఫిర్యాదు చేశారు.

## ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్

ఢిల్లీ: ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో యూత్ కాంగ్రెస్ సభ్యులు చేపట్టిన షర్ట్‌లెస్ నిరసనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తగా, ఆ సంస్థ ఇప్పుడు తమ చర్యను వినూత్నంగా సమర్థించుకుంది. మహాత్మా గాంధీ ఫొటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ తమ నిరసన సరైనదేనని చెప్పే ప్రయత్నం చేసింది. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియా-ఏఐ సమ్మిట్‌లో పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిరసనకు దిగారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. సదస్సు జరుగుతున్న ప్రాంగణంలోనే తమ చొక్కాలు విప్పి, (ప్రధాని రాజీపడ్డారు)" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇండియా ఏఐ సమ్మిట్ డిస్‌ప్లే బోర్డు ముందు నిలబడి ఫొటోలు తీయడంతో కొంత గందరగోళం ఏర్పడింది. అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని బీజేపీ, ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో, యూత్ కాంగ్రెస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. 'షర్ట్‌లెస్ కాంగ్రెస్' అనే ట్యాగ్‌తో ఉన్న గాంధీజీ చిత్రపటాన్ని షేర్ చేస్తూ, "మేము గాంధీజీ వారసులం, షర్ట్‌లెస్ అయినా ఫర్వాలేదు" అని హిందీలో రాసుకొచ్చింది. నిరసనకారులను భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకుని సదస్సు ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ప్రపంచస్థాయి సదస్సులో ప్రచారం కోసమే కాంగ్రెస్ ఈ చర్యకు పాల్పడిందని అధికార పక్షం ఆరోపిస్తుండగా, ప్రజాస్వామ్యంలో ఇది నిరసన తెలిపే హక్కులో భాగమేనని విపక్ష నేతలు వాదిస్తున్నారు.

## అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు

హైదరాబాద్: రైతుబడి అగ్రి షో వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తే రైతులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని అన్నారు. సాగు పనిముట్లకు రాయితీపై రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చిస్తామని హరీశ్ రావు వెల్లడించారు. అగ్రి వంటి కార్యక్రమాలు రైతులకు అన్ని రకాలుగా దోహదపడుతాయని అన్నారు. ఈ అగ్రి షో కార్యక్రమంలో రైతుబడికి చెందిన రాజేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావుపై ప్రశంసలు కురిపించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో స్వయంగా తనకు ఫోన్ చేసి సాగర్‌లో స్థానిక పరిపాలన లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని మీద వార్తలు రాస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటానని తనకు చెప్పారని గుర్తుచేసుకున్నారు. అప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద పాలన ఉండేదని అన్నారు. ఆ సమయంలో తాను రెండు మూడు వార్తలు రాశానని, మిగతా మీడియా కూడా స్పందించి వార్తలు రాసిందని అన్నారు. వాటి ఆధారంగా హరీశ్ రావు నాగార్జున సాగర్‌ను మున్సిపాలిటీగా చేసి స్థానిక పాలన జరిగేలా చేశారని గుర్తు చేసుకున్నారు.

## ఈ నెల 26 నుంచి జనసేన

# ఉద్యమి సభ్యత్వాలు..

అమరావతి: జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

# దిగ్భ్రాంతి కలిగించింది

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి

# తిరగడం దారుణం



ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి నిరసన తెలపడం తనను తీవ్రంగా ఆవేదనకు గురిచేసిందని అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని 60కి పైగా దేశాలు తమ ఆవిష్కరణలతో పాల్గొన్న అంతర్జాతీయ సదస్సులో ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఈ పనులు దేశ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని స్వాగతించాల్సింది పోయి, ఇలాంటి నిరసనలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాను ఇటీవల ఢిల్లీ ఏఐ సదస్సుకు హాజరయ్యానని, వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినూత్న మార్పులు తీసుకురాబోతోందని వివరించారు. టెక్నాలజీని ప్రజల మేలు కోసం వినియోగించడం తనకు అలవాటని స్పష్టం చేశారు. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని తీసుకొచ్చి సాగును సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు.

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ రథాన్ని', ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

దేశంలోనే ఏపీ అగ్రగామి

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం. మొదటి తారీఖునే పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నాను. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని వివరించారు.

మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. "స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వారు ఈ పథకాన్ని చక్కగా వినియోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. లక్ష మంది మహిళలను ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి మార్గనిర్దేశం చేసేందుకు లక్ష మంది మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 561 స్వయం సహాయక సంఘాలకు రూ.100.14 కోట్ల చెక్కును అందించారు.

టెక్నాలజీతో సుపరిపాలన

పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. "దేశంలో ఏ రాష్ట్రం కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించడం లేదు. త్వరలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నాం. ఇటీవల బిల్ గేట్స్ కూడా రాష్ట్రానికి వచ్చి రైతులు టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేశారు" అని గుర్తుచేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.

ఆరోగ్యానికి భరోసా, వ్యవసాయానికి చేయూత

ప్రజల ఆరోగ్యం కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నామని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగును సులభతరం చేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ ధర అందేలా, సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు.

### స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పటిష్ట చర్యలు

స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే 'స్వచ్ఛాంధ్ర' లక్ష్యమని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోందన్నారు. "గత పాలకులు వదిలేసిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే బృహత్తర కార్యక్రమం చేపట్టాం. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ పూర్తి చేస్తాం" అని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, దీనివల్ల పశువులు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వివరించారు.

చెత్త నుంచి సంపద.. మారాల్సిన తీరు

చెత్తను సంపదగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రితో పాటు మరో 5 ప్లాంట్లు త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా కుటుంబాలు హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుంటున్నాయి" అని ప్రశంసించారు. చెత్త నిర్వహణలో జపాన్ పౌరుల తరహాలో మన ఆలోచనా తీరు మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

మొదటి పేజి తరువాయి

ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కృత్రిమ మేధ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని అన్నారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని అన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానవ మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని చెప్పారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని నొక్కిచెప్పారు. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం కోరారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని, అయితే సరైన రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని సీఎం ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి, సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలని సూచించారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

# కేవలం మెరిట్ లిస్టే

అనంతగిరి: కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. " మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచన చెప్పి.. అందర్నీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ పెరిగింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు. ఫలితాల కోసం ఏమాత్రం ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు బాగా రాయలేనేమోననే ఆందోళనతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చూశానని, కాబట్టి ఫలితాల గురించి భయపడవద్దని అన్నారు. పరీక్షలు అనేవి జీవితంలో చిన్న పందెమని గుర్తుంచుకోవాలని సూచించారు. ఒక పరీక్ష సరిగ్గా రాయకుంటే మన జీవితం అంతటితో ఆగిపోదని అన్నారు. పరీక్షల తర్వాత ఎంతో జీవితం ఉందని వ్యాఖ్యానించారు. పరీక్షల భయంతో ఏదైనా చేసుకుంటే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షోభిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. పరీక్షల వంటి చిన్న చిన్న అంశాలను దాటుకుంటూ వెళితే జీవితంలో పెద్ద పెద్ద వాటిని సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు.

## ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

అమరావతి: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. పదుల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి టీ-షర్టులపై 'ఎప్‌స్టీన్స్ ఫైల్స్', 'మోదీ రాజీపడ్డారు' వంటి వాక్యాలు, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు ముద్రించి ఉన్నాయి. సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు నిరసనకారులను ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని నిరసనకారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన సదస్సు ప్రాంగణంలో కలకలం రేపింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు.

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026... న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

మొదటి పేజి తరువాయి

మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది. 1. ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ 2. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు 3. సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ 4. శాస్త్రీయ ప్రగతికి ఏఐ 5. సామాజిక సాధికారతకు ఏఐ లభ్యత 6. మానవ వనరుల అభివృద్ధి 7. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన ఏఐ వ్యవస్థలు. "ఏఐని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అందరికీ అందుబాటులో ఉండే అర్థవంతమైన కనెక్టివిటీ అత్యంత అవసరం" అని ఈ డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఓపెన్ సోర్స్, ఇంధన సామర్థ్యం గల ఏఐ మౌలిక సదుపాయాల అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేసింది. 'చార్టర్ ఫర్ ది డెమొక్రాటిక్ డిఫ్యూజన్ ఆఫ్ ఏఐ' అనే స్వచ్ఛంద, నిర్బంధం లేని ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది జాతీయ చట్టాలను గౌరవిస్తూనే, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి, స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, పాలన, ప్రభుత్వ సేవల వంటి రంగాల్లో ఏఐ పాత్రను విస్తరించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. సురక్షితమైన, నమ్మకమైన ఏఐ వ్యవస్థలను నిర్మించడం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరిగి, దాని పూర్తి ప్రయోజనాలను పొందగలమని పేర్కొంది. ఈ సమ్మిట్ ద్వారా ఏర్పడిన ఏకాభిప్రాయం, భవిష్యత్తులో ఏఐని మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారానికి మార్గం సుగమం చేస్తుందని సభ్య దేశాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మెరిట్ ప్రకారమే పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దీనిని ఏమాత్రం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. మంచి ప్రతిభ కనబరిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కూడా కావొచ్చని అన్నారు. నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం వేల కోట్ల రూపాయలను ఆ రోజుల్లోనే త్యాగం చేశారని, జవహర్ లాల్ నెహ్రూ జైల్లో ఉన్నారని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.

## ఏఐ సమ్మిట్ వద్ద యూత్ కాంగ్రెస్ నిరసనలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026 వేదిక వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన నిరసనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని అభివర్ణించారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికలని అన్నారు. ఇలాంటి వేదికల్లో హుందాగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా... అభిప్రాయ భేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలని కేటీఆర్ అన్నారు. గ్లోబల్ ఈవెంట్‌లలో ఇలాంటి నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని విమర్శించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.

## 'ఏఐ'ని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో:

ఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు. భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో చాలా రంగాల్లో ఉద్యోగాలు పోయే అవకాశం ఉందని, దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వారు ఓడిపోయారని వెల్లడించారు. సమాజం కూడా అలాంటి వాళ్లను బహిష్కరించాలని హితవు పలికారు.

## వేదధ్యాయ కలెక్షన్స్ లేడీస్ షో రూమ్ . బాయ్స్ హాస్టల్, ఆరోగ్య నగర్, ఎస్ పి ఆర్ హిల్స్, యూసుఫ్‌గూడ నందు ప్రారంభం

### వేదాంతి రెడ్డి ఆద్య చేతుల మీదుగా షాపు ప్రారంభించడం జరిగింది



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21 (లోకల్ గైడ్ ప్రతినిధి) వేదధ్యాయ కలెక్షన్స్,ఎక్స్‌క్లూజివ్ లేడీస్ షో రూమ్ ఆరోగ్య నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ యూసుఫ్ గూడ నందు చిన్నారులు వేదాంతి రెడ్డి ఆద్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా షాపు యజమానురాలు పవిత్ర గారు మాట్లాడుతూ మన దగ్గర అన్ని రకాల ఫ్యాన్సీ ఐటమ్స్ చీరలు దొరుకుతాయి ప్రారంభ ఆఫర్లు కూడా ఉన్నాయిచీరలు రూ. 200/- నుండిప్రారంభమవుతాయి. కుర్చీలు రూ. 150/- నుండి ప్రారంభమవుతాయి. ,లైనింగ్స్ ,ఫాల్స్ , అన్ని రకాల బ్యాంగిల్స్ అందుబాటులో ఉన్నాయి. మన చిప్ బాయ్స్ హాస్టల్ ఆరోగ్య నగర్ ఎస్టిఆర్ ఎస్పిఆర్ హిల్స్ యూసఫ్ గూడనందుప్రారంభించడంజరిగింది.అంతేకాకుండారూ5000/- పైన కొనుగోలు చేస్తే రూ. 500/- విలువైన చీరను ఉచితంగా పొందండి.. ఈ అవకాశాన్ని మన ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాపు యజమానిరాలు పవిత్ర కోరారు.స్టేషనరీ 9160099997 సెల్: 9160099997. వేదద్యాయ లోసేకరణలుమొత్తం అమ్మకం & రిటైల్అన్ని రకాల చీరలు, దుస్తులు, ఫ్యాన్సీ స్టోర్ 1 గ్రాము ఆభరణాలు మరియు స్టేషనరీ అందుబాటులోఉన్నాయి .జగదీశ్వర్ రెడ్డి, పవిత్ర చిన్నారులు వేదాంత రెడ్డి ఆద్య ఈ కార్యక్రమంలో బంధువులు స్నేహితులు మిత్రులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి పవిత్ర గార్లకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి రిటైల్ గా హోల్సేల్ గా షాపు దినదినాభివృద్ధి చెందాలని ఎక్కువ లాభాలు పొందాలని ఆశీర్వాదాలు అందించారు కొన్ని కలెక్షన్స్ కొనుగోలు చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అంజనాపురం గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశాన్ని ప్రారంభించిన..

### సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం/ తల్లాడ:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో నూతన నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ టి. కర్ణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, హౌసింగ్ ఏఈ, అంజనాపురం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి,జక్కంపూడి కిషోర్, గణేష్ ల రవి, రాయల రాము,మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్, సర్పంచులు నల్లగొర్ల రాధా కృష్ణయ్య, కటిక కిరణ్ కుమార్, భూక్యా కాళోజీ, దేవరపల్లి శ్రీనివాసరావు, మస్కట్ల బాబు, తాళ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



మిడ్జిల్ ఫిబ్రవరి 21:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ గ్రామానికి చెందిన శివలీల కి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం గ్రామ సర్పంచ్ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.శివలీల అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటుండగా, ప్రభుత్వం నుండి మంజూరైన ఈ సహాయం కుటుంబానికి ఎంతో ఉపయుక్తమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైనప్పుడు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని చెప్పారు. శివలీల ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల శివ కృష్ణయ్య మల్లేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన ---చేసిన మేయర్



ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగు తున్నాయి. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్లో ఈరోజు సీసీ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు హాజరైన కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు.మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.49 లక్షల వ్యయంతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతగా, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాంత అభివృద్ధికి మౌలిక వసతులు ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రెయినేజీ సౌకర్యాలు అందించేందుకు కార్పొరేషన్ కట్టుబడి ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ధనాల రాధా, 27 వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్,డివిజన్ నాయకులు ధనాల వెంకటరమణ, ధనాల శ్రీకాంత్, శ్రీనివాసరావు, భుజంగరావు, పద్మ వెంకన్న, కోటేశ్వరరావు, జహీర్ రెడ్డి అధికారులు, డి ఇ నరేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ పవన్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణపేట ఫిబ్రవరి 21లోకల్ గైడ్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారంజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు హనుమంత్, అశోక్ లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట బస్టాండ్, ప్రధాన చౌరస్తాల లో, బ్యాంకుల వద్ద అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచ రిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తు ల వేలిముద్రలు సేకరించి క్రిమి నల్ రికార్డులతో సరి పోల్చా రు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాల ని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పేట చైర్ పర్సన్ ను సన్మానిం చిన కాకర్ల నారాయణమ్మ



నారాయణపేట ఫిబ్రవరి 21లోకల్ గైడ్ ::నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ను శనివారం 3వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య శాలువా కప్పి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా 3వ వార్డు సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని చైర్ పర్సన్ కోరారు.కాకర్ల నారాయణమ్మ ను చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ దంపతులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాం. సామాజిక బాధ్యతను పాటిస్తాం - రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరు శ్రీనివాస్



మిర్యాలగూడ ఫిబ్రవరి 21 (లోకల్ గైడ్ తెలంగాణ)కె ఎన్ ఎం డిగ్రీ కళాశాల మిర్యాలగూడ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాప్ ముగింపు దశకు చేరుకుంది ఈ ముగింపు ప్రోగ్రాంకు విశిష్ట అతిథిగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరీ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. సభాధ్యక్షులుగా కళాశాల శ్రీ భీమార్జున రెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అయిన గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో రైస్ మిల్లర్స్ యొక్క పాత్ర ఎంతో క్రియాశీలకమైనదని పట్టణ అభివృద్ధి మాత్రమే కాదు వ్యాపారాభివృద్ధి మాత్రమే కాదు సామాజిక బాధ్యతతో కూడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కూడా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాత్ర మరువలేనిది అని తెలియజేశారు. కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాల మిర్యాలగూడలో జరుగుతున్న క్వాంటిటీ టు టెక్నిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా హాజరైన నేను అధ్యాపకుల యొక్క ఆలోచన సరళిని తెలుసుకోవడం అదేవిధంగా అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా మారి కళాశాలలో ఇలా ట్రైనింగుకు రావడం అనేది మంచి శుభ పరిణామం అని ఈ విధంగా అధ్యాపకులు ట్రైనింగ్ తీసుకోవడం ద్వారా విద్యార్థులకు సులభంగా పాఠాలు బోధించడానికి అవకాశం కలుగుతుందని ఈ వర్క్ షాప్ నిర్వాహకుడైన డాక్టర్ గుమ్మడి నరేష్ యొక్క విశేషమైన





కృషిని ఇందుకు అభినందిస్తున్నానని గతంలో కూడా నరేష్ నేషనల్ సెమినార్ లో కూడా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యొక్క పాత్ర ఉండిందని తెలియజేశారు. కేఎన్ఎం కళాశాలలో నరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ నిజంగా అభినందనీయమని భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమంలో కూడా తమ పాత్ర ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నిర్వాహకుడు డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ కళాశాలలో తనకు ఇంతటి సౌకర్యాలు కల్పించి తన వెన్నంటి ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్ భీమార్జున రెడ్డి సార్ కి తను ఎల్లవేళలా రుణపడి ఉంటానని అంతేకాక తన ప్రతి అడుగులో అభివృద్ధి వైపు ప్రయాణించే విధంగా ప్రిన్సిపల్ ప్రోత్సహిస్తున్నారని దాని ద్వారానే ఇంతటి ఉన్నత శిఖరాలను సాధించడం సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ కి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అంతేకాక ఈ వర్క్ షాప్ నిర్వహణకు ప్రోత్సహించిన రూసా స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ సౌందర్య జోసెఫ్ మేడంకు తెలంగాణ ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ బాల భాస్కర్ సార్ కి అదేవిధంగా కళాశాలలో ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ వారికి అలాగే వర్క్ షాప్ లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అధ్యాపకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున రెడ్డి మాట్లాడుతూ వర్క్ షాప్ నిర్వహణ అంత సులభమైనది కాదు ఈ వర్క్ షాప్ నిర్వహణలో చలాకిగా ఉంటూ డిపార్ట్మెంట్ ని అభివృద్ధిని చేస్తున్నందుకు డాక్టర్ గుమ్మడి నరేష్ ని అభినందించారు. ఈ సందర్భంగా గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ కేఎన్ఎం కళాశాల స్థాపించిన దగ్గర నుంచి అది అభివృద్ధి వైపు ప్రయాణిస్తున్న ప్రతి దశలో కూడా మా మిల్లర్స్ అసోసియేషన్ యొక్క ముద్ర ఉందని కేఎన్ఎం కళాశాల అభివృద్ధికి గతంలో కాదు భవిష్యత్తులో కూడా తమ వెన్నుదన్నులు ఉంటాయని కళాశాల సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ పార్టిసిపెంట్స్ మాట్లాడుతూ కేఎన్ఎం కళాశాల సిబ్బంది వారి యొక్క హాస్పిటాలిటీ అదే విధంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ యొక్క ఆర్గనైజేషన్ డాక్టర్ గుమ్మడి నరేష్ టైం టేబుల్ రిసోర్స్ పర్సన్ ల ఎంపిక ప్రోగ్రాంను నడిపించిన విధానము అధ్యాపకులకు ఒక కొత్త వరవడిని సృష్టించింది వారు క్లిష్టతరమైన టాపిక్స్ లలో రిసోర్స్ పర్సన్ లతో ఇంటరాక్ట్ అయి సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా విద్యార్థులకు సులభంగా పాఠాలు చెప్పడానికి సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం తనకు మరొక కొత్త అనుభవాన్ని ఇచ్చిందని భవిష్యత్తులో ఇంతకంటే విస్తృత కార్యక్రమాలు నిర్వహించడానికి ఇది ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఎం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డి దయానందం పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 21 ( లోకల్ గైడ్ ):సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం, పెన్షనర్స్ సర్వీస్ రూల్స్ పుస్తకాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో రూ. కోటి రూపాయలతో తారకరామ నగర్ లో ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశామని, అలాగే జగిత్యాల పట్టణ బై పాస్ రోడ్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు జరిగిందని, అందులో సీనియర్ సిటిజెన్లకు ఉచితంగా అల్పాహారం, వైద్య సేవలు, వినోద కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.వయో వృద్ధుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్న సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ఉపాధ్యక్షులు పి.అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి ఎం. డి. యాకూబ్, నాయకులు కొక్కుల ఆంజనేయులు, బాలయ్య,కౌన్సిలర్ క్యాదసు నవీన్ , కొలగని సత్యం,బక్కశెట్టి అంజన్న,తదితరులు పాల్గొన్నారు.

## సోషలిజం అజేయం. అధ్యాయనం ద్వారా సమాజ మార్పు.

### ఘనంగా రెడ్ బుక్ డే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 21. (లోకల్ గైడ్). రెడ్ బుక్ డే అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక ముఖ్యమైన దినోత్సవమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు . శనివారం సుందరయ్య భవన్ రుద్రాక్ష ఎర్రయ్య స్మారక హాల్లో రెడ్ బుక్ డే సందర్భంగా బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం అనే బుక్ ను సిపిఎం నల్గొండ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక మార్పు, మానవ హక్కులు , సమానత్వం కోసం రాసిన గొప్ప పుస్తకాలను గౌరవించుకోవడానికి ఈ రోజును కేటాయించారని అన్నారు.1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఏంగెల్స్ రాసిన "కమ్యూనిస్ట్ మేనిఫెస్టో" మొదటిసారిగా ప్రచురించబడింది. ఈ పుస్తకం ప్రపంచ చరిత్రను, రాజకీయాలను , సామాజిక ఆలోచనా దృక్పథాన్ని విప్లవాత్మకంగా మార్చివేసింది. ఆ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజును నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అభ్యుదయ రచయితలు, మేధావుల మీద దాడులు పెరుగుతున్న తరుణంలో,అంటే ప్రజాస్వామ్య విలువల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గాల హక్కుల కోసం రాసిన సాహిత్యానికి ప్రాచుర్యం కల్పించడం. స్వేచ్ఛా ఆలోచనలను , పుస్తకాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ దినోత్సవం పుట్టిందని,'రెడ్ బుక్' అంటే కేవలం కమ్యూనిస్ట్ పుస్తకాలు అని మాత్రమే కాదు. సామాజిక న్యాయం, సమానత్వం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఏ అభ్యుదయ పుస్తకాన్నైనా 'రెడ్ బుక్'గా పరిగణించాలని అన్నారు. శనివారం పఠన సంస్కృతి పెంచే దృష్టితో సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఎంత అవసరమో ప్రజలకు వివరించాలి.అభ్యుదయ విప్లవ భావాలు అభివృద్ధి చేసే లక్ష్యంతో కుల, మత, వర్గ విభేదాలకు వ్యతిరేకంగా పోరాడిన మేధావుల రచనలను నేటి తరానికి పరిచయం చేయాలి. ప్రపంచవ్యాప్తంగా అమెరికా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ తమ ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్యన యుద్ధాలు సృష్టిస్తుందని ఆరోపించారు యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఏకం చేయాల్సిన కర్తవ్యం మనపై ఉందని అన్నారు అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సుంకాలను పెంచుతూ దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకరావలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ యం డి సభ్యులు యం డి సలీం, దండెంపల్లి సత్తయ్య, కొండ అనురాధ, నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, పట్టణ మండల కమిటీ సభ్యులు అవుట రవీందర్ పోలే సత్యనారాయణ అద్దంకి నరసింహ గుండాల నరేష్ గంజి నాగరాజు ముత్యాలు యాదగిరి లింగమ్మ కన్నె కంటి సత్యనారాయణ సర్దార్ అలీ రుద్రాక్షి రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మధిర డిపో లో ఘనంగా ప్రగతి రథచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం..



ఖమ్మం జిల్లా, మధిర (లోకల్ గైడ్): టి.జి.ఎస్.ఆర్.టి.సి మధిర డిపోలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు ప్రగతి రథచక్ర అవార్డులు ప్రదానోత్సవ కార్యక్రమం మధిర డిపో మేనేజర్ ఆర్.రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.డిపో పరిధిలో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి అదేవిధంగా తమ తమ విధులలో ఎక్కువ ఆదాయం తెచ్చిన కండక్టర్లకు మరియు ఎక్కువ ఆయిల్ ఆదా చేసిన డ్రైవర్లను గుర్తించి క్యాష్ అవార్డులతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన.రమేష్ సీఐ ఆఫ్ పోలీస్ మధిర టౌన్ మరియు మధు సీఐ ఆఫ్ పోలీస్ మధిర రూరల్ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ,వారి కృషి సంస్థ అభివృద్ధికి బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రగతి రథచక్ర అవార్డు ఉద్యోగుల్లో ఉత్తేజాన్ని పెంపొందించి, సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రత,సమయపాలన మరియు సేవా ప్రమాణాలు మెరుగుపర్చడంలో సిబ్బంది సమిష్టి కృషి కీలకమని అన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రతిభ కనబరచాలని, అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని డిపోలో మిగతా ఉద్యోగస్తులు కూడా ముమ్మందు అవార్డులు తీసుకొని కోరారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.ఎఫ్ రవీందర్, ట్రాఫిక్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు,ఆఫీస్ సిబ్బంది,విజిలెన్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది మరియు డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు...

## స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 21( లోకల్ గైడ్ ) : స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా "ది స్పోర్ట్స్ ఎరీనా క్రికెట్ బాక్స్" ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణీ శ్రీనివాస్ లు ప్రారంభించగా గ్రాండ్ షటిల్ బాక్స్ ను మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని,యువత తమకు అందుబాటులో ఉన్న స్పోర్ట్స్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దూరు స్వతంత్ర మహేష్ స్పోర్ట్స్ సెంటర్ నిర్వాహకులు దొండపాటి జనార్ధన్ సరళ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, అనుమల్ల రమేష్, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, బండి సత్యం, అత్తినేని రాజేంద్రప్రసాద్ ,వేముల సురేందర్, బ్రాహ్మణపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం -నవరత్నాలు



1. గురువు మాట దాటవేయ
పరువు చెరువు పాలు కాదా శు
క్రాచార్యుని లెక్కచేయని
చక్రవర్తి "బలి" కాలేదా.

2.నీటిలో ఈదాలంటే
ఆడించాలిగా కాళ్లుచేతులు
సంసారంలో గెలవాలంటే
ఊపాలిగా నిలువుగా తలలు.

3.మార్పు అంటే
నీవెందుకు పడతావు డీలా
గొంగళి పురుగు
సీతాకోకచిలుకై కులకడం లేదా.

4.ఆకాశం ఎంత విశాలంగా ఉన్నా
చుక్కలకే విలువ ఎక్కువ కాదా
శరీరం ఎంత పెద్దగా ఉన్నా
మనసు ఆజ్ఞలే పాటించు కదా

5.వంకర మాటలు
ప్రజలు నమ్ముతారా
వంకాయల రేటుకు
వజ్రాలను అమ్ముతారా .

6.పిట్టకు విసిరితే
తగలవచ్చు చెట్టుకు బాణం
మనిషిని కసిరితే
గుచ్చవచ్చు మనసును వాగ్బాణం.

7. పదవులకై ప్రహసనమే
రాజకీయం
పెదవులపై దరహాసమే
ఆకర్షణీయం

8.పన్నెండఅంకెల కార్డు
అన్నిటికీ అదే కదా జరూర్
చిత్రగుప్తుడి రికార్డుకు
సైతం అడగొచ్చేమో ఆధార్.

9.కలత చెందితే
కలుగు భయం
కవిత చదివితే
తొలుగు భయం .

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

# నేటి యువత క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలి..

సీఎం కప్ -26 ఫైనల్స్, ఫ్రెండ్స్ కప్ టోర్నీని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి జోష్ నింపిన రామసహాయం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం: నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ కళాశాల



మైదానంలో సీఎం కప్ -26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ - 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ.. అనేక చర్యలు చేపట్టారని, ఖమ్మంలో సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు.

## నాకు క్రీడలంటే ఇష్టం..: ఎంపీ

గతంలో తాను అథ్లెటిక్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాం రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో..: డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఏసీపీ వెంకట్రావ్, రవి మారుత్, సారంగపాణి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, ఉమ్మినేని కృష్ణ, మురళి, సాంబమూర్తి, పలువురు కోచ్ లు, పీఈటిలు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులకు టీ షర్ట్ స్పాన్సర్ చేసిన జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు అండగా నిలువాలని గొప్ప సంకల్పంతో వరంగల్ జిల్లా బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా క్రీడాకారులకు టీ-షర్ట్స్ స్పాన్సర్ చేసిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్.ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాలని, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలను కూడా సమానంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువత తమ ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మైదానాలకు రావాలి. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ, యువ నాయకుడు కాంగ్రెస్ సింగారపు తరుణ్, ఐనవోలు మండల యువ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీనిధి రివ్యూ మీటింగ్.రికవరీ లేక శ్రీనిధి లో బకాయిలు పెరుగుతున్నాయి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 21 (లోకల్ గైడ్ తెలంగాణ )శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో శ్రీనిధి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్ మాట్లాడుతూ శ్రీనిధి ప్రతి ఒక్క మహిళా సంఘానికి అత్యవసరానికి లోన్లు ఇస్తున్నదని దీని ద్వారా 200 మంది మహిళా డ్రైవర్లు పనిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కూడా పెట్టుకున్నట్లయితే మహిళా సంఘాలకు శ్రీనిధి రుణాలు ఇస్తామని అన్నారు. రికవరీ కల్చర్ లేకపోవడం వల్ల శ్రీనిధిలో బకాయిలు పెరుగుతున్నాయని తెలియజేశారు. అందరు 100శాతము శ్రీనిధి రికవరీ ఉండాలని తెలియజేశారు. ఏప్రిల్ నుంచి నూతనంగా కొత్త ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా లోన్ తీసుకొని చనిపోయిన సభ్యులకు కట్టిన అమౌంట్ తిరిగి వాపసు ఇస్తామని తెలియజేశారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పేరు మీద మార్చి 31 వరకు 100% రికవరీ చేసి పది లక్షల రూపాయల వరకు వారికి ఇన్సూరెన్స్ చెల్లిస్తామని తెలియజేశారు . దీని ద్వారా రుణాలు ఇప్పిస్తామని చెప్పారు. అదేవిధంగా సోలార్ సిస్టం రోడ్స్ తదితర వాళ్లకు కూడా మహిళా సంఘాలకు రుణము ఇస్తామన్నారు. తిరిగి తీసుకున్న రుణము సక్రమంగా చెల్లిస్తే ఆ సంఘాలకు ఇన్సెంటివ్ కూడా ఇస్తామని తెలియజేశారు. ముఖ్యంగా మార్చి 31 వరకు శ్రీనిధి బకాయిలు మొత్తము పూర్తిగా క్లియర్ చేయాలని అన్నారు. శ్రీనిధి బకాయి విషయంలో ఎవరైనా వ్యక్తిగతంగా వాడుకున్నట్లయితే వారి పైన ఆర్ఆర్ యాక్టివ్ ఇంప్లిమెంటు చేయడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డ్ ఆఫీసర్స్ ప్రతిరోజు ఒక గంట పాటు మెప్మా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో బ్యూటీ పార్లర్స్ నిర్వహించేవారు 55 మంది ఉండి వారు 70 లక్షల శ్రీనిధి రుణము తీసుకున్నారని తెలియజేశారు. శ్రీనిధి బకాయిలు చెల్లించే విషయంలో వార్డ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా కృషి చేయాలని తెలియజేశారు. ప్రాపర్టీ టాక్స్ ప్రతి ఇంటికి నోటీస్ సర్వీస్ చేయాలని మార్చి 31 వరకు 100% ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చిలుకూరి సుధా బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీనిధి రుణం విషయంలో వార్డు ఆఫీసర్లు మెప్మా రిసోర్స్ పర్సన్స్ ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా క్లియర్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ జ్ఞానేశ్వరి, డి ఆర్ డి ఏ ఏపీ డి శ్రవణ్ కుమార్, శ్రీనిధి రీజనల్ మేనేజర్ శ్రీలేఖ, మెప్మా టిఎంసి బక్కయ్య, సి ఓ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనిధి మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మల్లేశ్వరి, ఉమా వార్డు ఆఫీసర్స్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.


# కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అమలు చేయాలి...

ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు చెల్లించాలి.

ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలి.

రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలి.

సీఐటీయూ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు..



ఖమ్మం జిల్లా, మధిర (లోకల్ గైడ్ ):ఆశా కార్యకర్త సమస్య పరిష్కారం కోసం ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పిలుపునిచ్చారు.ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక వైద్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని మట్టి ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ.ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేలు ఫిక్స్ డ్ వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత,పీఎఫ్,ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఇన్సూరెన్స్ లను ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చర్చించి వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామనీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు అనేక నిరసనలు చేశామని గుర్తు చేశారు.అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు,ఇతర కార్మికులు ఒత్తిడికి గురవుతున్నారనీ తెలిపారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల ల సమస్యలు,సంఘటిత ఆసంగటిత కార్మికుల సమస్యలు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు ఇచ్చిన హామీలను చర్చించి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నంద్రు సుధారాణి,ధనలక్ష్మి, నాగమణి,స్వర్ణ,పార్వతి,తదితరులు, పాల్గొన్నారు...

# గ్రామీణ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఒక వరం అంబత్రాయ స్వామి ఆదిపరాశ్రీ బస్సుకేటాయింపుఆదర్శం

బాధపడ్డాను..విద్యార్థులు బాధ పడొద్దనే...

నా హిందీ టీచర్ కు వంద బాకీ పడ్డా

స్వామి ఆది పరాశ్రీ

బిజ్వార్ జెడ్పీ పాఠశాలలో ఉచిత పాఠశాల బస్సును ప్రారంభించిన కలెక్టర్.



నారాయణపేట ఫిబ్రవరి 21:(లోకల్ గైడ్)గ్రామీణ ప్రాంతాల విద్యార్థు లు పాఠశాలకు సురక్షితంగా సకాలంలో చేరుకునే రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత పాఠ శాల బస్సు ఒక వరం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అంబా త్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ రూ.40 లక్షల వ్యయం గల పాఠశాల బస్సును ఉచితంగా అందజేశారు. శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ తో కలిసి ఉచిత పాఠశాల బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూదూర ప్రాంత గ్రామాల నుంచి పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు.ఈ సేవను బిజ్వార్‌కు చెందిన శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీదాతృత్వంతో ఏర్పాటు చేశారని, ఆయన ఏర్పాటు చేసిన ఈ రవాణా సౌకర్యం ద్వారా మండలం లోని కొత్తపల్లి, పాతపల్లి, మొగ్దుంపూర్ గ్రామాలకు చెందిన మొత్తం 63 మంది విద్యార్థులు ప్రత్యక్ష లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలిపారు. ఈ బస్సు సేవ వల్ల విద్యార్థులు సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరుకొని నిరంతర విద్యా భ్యాసం కొనసాగించేందుకు అవకాశం ఉందని చెప్పారు. గ్రామీణ వెనుకబడిన ప్రాంతా ల విద్యార్థులకు విద్య అందు బాటులో ఉండేందుకు రవా ణా సౌకర్యం కీలకమని తెలి పారు. స్థానిక పండుగలు వేడుకల కారణంగా తరచుగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కావడం వారి అభ్యా సానికి అంతరాయం కలిగి స్తుందని పేర్కొంటూ, విద్యకు ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధా న్యం ఇవ్వాలని తల్లిదండ్రులు గ్రామ ప్రజలను కలెక్టర్ ను కోరారు. తరచూ గైర్హాజరు వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని క్రమ బద్ధమైన హాజరుకు కుటుం బాలు సమాజం కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ శ్రీఆదిత్య పరాశ్రీ స్వామీజీ మాట్లాడుతూ తాను చిన్న ప్పుడు ఇదే పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. ఆ పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞతాభావంతోనే ఈ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశానన్నారు. తాను చేసింది సేవ కాదని,బాధ్యత కర్తవ్యం అని అన్నారు. తాను చదు వుకునే రోజుల్లో ఇంట్లి అన్ని పనులు చేసి పాఠశాలకు ఆలస్యంగా వచ్చేవాడిని, అలాంటిది పక్క ఊర్ల నుంచి విద్యార్థులు నడుచుకుంటూ రావడం సాహసమే అన్నారు. పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయ డం ధర్మం అని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులు నడు చుకుంటూ ఆశ్రమం ముందు



నుంచి పాఠశాలకు వెళ్తుండ టం చూసి తనకు ఎంతో బాధ కలిగిందని, ఆ కష్టాన్ని తొల గించాలనే సంకల్పంతో ఈ ఉచిత బస్సు సేవను ప్రారంభించానని తెలిపారు. 2024 లో పాఠశాలకు బస్సు ఇవ్వాలని నిర్ణయించుకుంటే అన్ని నియమ నిబంధనల ప్రకారం ప్రక్రియ పూర్తి చేయడానికి 2026 జనవరి అయిందన్నారు. బస్సు విష యంలో ఆర్టీవో ఎంతో సహక రించింది అని చెప్పారు. సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయడం ఎంత ముఖ్యమో, అవి చట్టపరమైన పరిమితు లలోనే లోబడి ఉండటం మరింత ముఖ్యమని స్వామీ జీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశం ఉన్న ప్పటికీ ప్రతి కార్యక్రమం చట్టా న్ని గౌరవిస్తూ నిర్వహించా ల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. దేశంలో ఉన్న స్వామీజీలు దేశానికి ధర్మానికి కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు. బిజ్వార్ జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యా ర్థులు ఈ ఉచిత బస్సు అవ కాశాన్ని సద్వినియోగం చేసు కొని క్రమం తప్పకుండా పాఠ శాలకు హాజరవుతూ తమ లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.కార్యక్రమంలో తన చిన్ననాటి ఉపాధ్యాయు రాలు సంజన ని దర్శించగానే స్వామీజీ భావోద్వేగానికి లోనయ్యారు. గురువుల పట్ల తనకు ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేస్తూ, జీవితంలో ఎదుగుద లకు గురువుల మార్గదర్శక త్వమే అసలు పునాది అని పేర్కొన్నారు. తనకు పాఠశా లలో రెండుసార్లు 50, 50 రూపాయల పరీక్ష ఫీజు చెల్లిం చిన హిందీ టీచర్ సంజనకు తాను 100 రూపాయలు బాకీ ఉన్నానని, వాళ్ళ ఇంటికి వెళ్ళి 100 రూపాయలు ఇస్తా నని నవ్వుతూ చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారి గోవింద రాజులు మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన జిల్లాల పరంగా రాష్ట్రం లో మన జిల్లా రెండవ జిల్లా గా నిలవడం గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా ఆధ్యా త్మిక రంగంలో ఉన్న వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అత్యంత ఆదర్శప్రాయమని అభినందించారు. సమాజం లోని అన్ని వర్గాలు విద్యాభి వృద్ధికి తోడ్పడితే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపే తం అవుతాయని పేర్కొన్నా రు. ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు గ్రామ ప్రజలు ఈ సేవ ను అభినందిస్తూ, ఇది విద్యా ర్థుల ప్రయాణ కష్టాలను తగ్గించి పాఠశాల హాజరును మెరుగుపరుస్తుందని తెలిపా రు.అంతకు ముందు జిల్లా పరిపాలన తరఫున కలెక్టర్ స్వామీజీ దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలియజేస్తూ, ఇటువం టి సేవా కార్యక్రమాలు మరింత మందిని విద్యాభివృ ద్ధి దిశగా ప్రేరేపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మేఘా గాంధీ, తహసిల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, బిజ్వార్ గ్రామ సర్పంచ్ అంజయ్య, కొత్తపల్లి సర్పంచ్ నర్సిములు, పాత పల్లి సర్పంచ్ తెరప్ప, మొగ్దుం పూర్ సర్పంచ్ తిరుమలేష్, పాఠశాల హెచ్ఎం కిషోర్ కుమార్, విద్యాశాఖ అధికారు లు రాజేంద్ర కుమార్, విద్యా సాగర్, నాగార్జున రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, నాయకులు శేర్ కృష్ణ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమి టీ చైర్మన్ పద్మమ్మ, గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమత డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా విజయవంతం.



తొర్రూర్, (లోకల్ గైడ్) మండల కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ,యన్. ఎస్ .ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ ,జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి, అని కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డిఅన్నారు. జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హోస్టు, ఎలక్ట్రీషియన్,ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి,జాబ్ లకు ఇంటర్వ్యూ ద్వారా ఈ జాబ్ మేళా కి 106మంది అభ్యర్థులు అటెండ్ అయిన వారిలో 30మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని తెలిపారు,. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు వంద శాతం చూపిస్తున్నాం. సమత డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## బాధితులపై అక్రమ కేసులు దారుణం

తెలంగాణ దళిత సమక్ష జిల్లా అధ్యక్షులు ఎదిరేపల్లి కాశన్న



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా : నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో జాతర సందర్భంగా జరిగిన వివాదంతో దళిత బడుగు బలహీన వర్గాలకు రక్షణగా నిలవవలసిన పోలీసులు బాధితులపై అక్రమంగా కేసులు నమోదు చేసి ఆ గ్రామానికి సంబందించిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి వత్తాసు పలకడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని తీవ్రస్థాయిలో విరుచుకోపడ్డారు. గ్రామానికి చెందిన చంద్రకళ కుటుంబం దేవుడు దర్శనానికి వెళ్ళగా అదే గ్రామానికి చెందిన తుకారాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీష్ రెడ్డి కన్ని రెడ్డి తో పాటు మరికొందరు వారిపై దాడి చేయడంతో పాటు సుమారు మూడు గంటల పాటు చిత్రహింసలకు గురి చేయడం సభ్య సమాజం తలదించుకునే సంఘటనగా ఆయన అభివర్ణించారు పోలీసులు నిందితులను శిక్షించవలసింది పోయి వారికి వత్తాసు పలుకుతూ బాధితుల పైన కేసులు నమోదు చేయడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నాలుగు నెలల చిన్నారి నిండు జీవితాన్ని బలి కావాల్సిన సంఘటన ఏర్పడిందని ఈ సంఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కులను కాపాడాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు

## ఘనంగా శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :శ్రీ విశ్వవసు సంవత్సరం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం చవితి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి.శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కాటేపల్లి ఇంటిపై కాంగ్రెస్ దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన ఎంపీ డి కే.అరుణ



నారాయణపేట ఫిబ్రవరి 21(లోకల్ గైడ్:కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై జరిగిన కాంగ్రెస్ దుశ్చర్యను పాలమూరు ఎంపీ డి కే అరుణ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.వెంటనే కాటేపల్లి వెంకటరమణారెడ్డి తో ఫోన్ లో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధి ఇంటిపై దాడికి యత్నించడం అధికార కాంగ్రె స్ అహంకారం, దుర్మార్గపు చర్యకు నిదర్శనం అన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీసేలా కాంగ్రెస్ వ్యవహ రిస్తుందన్నారు.అసత్య ఆరో పణలతో బురద జల్లే ప్రయ త్నం చేసి, పారిపోవడం కాదు ఆధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేశారన్నారు.సవాల్ స్వీకరిం చలేక, ఎమ్మెల్యే ఇంటి పైకి రౌడీలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయా నికి అద్దంపడుతుందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా అధికార కాంగ్రెస్ దుందుడుకుగా వ్యవహరి స్తుందన్నారు.కామారెడ్డి లో కేసీఆర్,రేవంత్ రెడ్డిలను ఓడించడాన్ని జీర్ణించుకోలేక,మొన్నటి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక కాంగ్రెస్,బి ఆర్ ఎస్ లు ఏకమై కక్ష రాజకీయం చేస్తున్నాయనీ ఆరోపించారు.

## రంజాన్ వేళ పటిష్ట భద్రతా ఏర్పాట్లు

-కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలు, వివిధ మసీదుల కమిటీ ప్రతినిధులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసంలో నమాజ్‌కు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. పండుగను సోదరభావంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అపోహలు లేదా వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మత పెద్దలు కూడా పోలీసులతో సమన్వయం పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మసీదు కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టిఎస్ఆర్టిసి

-బిసి ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్ష పదవి





హైదరా బాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): టిఎస్ ఆర్టిసి బిసి ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ నెంబర్ 330/2016) రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా వ్యవహరించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పున్న హరికిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆర్టీసీలో సుమారు 20 వేల మంది బిసి ఉద్యోగులు పనిచేస్తుండగా, మెజారిటీగా ఉన్న ఈ వర్గం ఉద్యోగులపై సమస్యల ప్రభావం అధికంగా పడుతోందని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ జీవోలు ఉన్నప్పటికీ సంఘానికి గ్రీవెన్స్ మీటింగ్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన మద్దతు అవసరమని కోరారు. ఈ అభ్యర్థనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ ఆర్టీసీ కార్మికులు, ముఖ్యంగా బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇదే సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా సంపత్ ముదిరాజ్ (రాణిగంజ్ డిపో)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో రాష్ట్ర, జోనల్, రీజనల్, డిపో స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న హరికిషన్ తెలిపారు. అలాగే విసి, ఎండీ ను కలిసి ఆర్టిసి కార్మికులు, బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ చైర్మన్ గుండ్ల ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు రాములు గౌడ్, రామేశ్వరం, పాండు యాదవ్, ఆంజనేయులు, నగేష్, పాండు తదితరులు పాల్గొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని సన్మానించారు.

# చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు ప్రారంభం



సిద్దిపేట, ఫిబ్రవరి 21: లోకల్ గైడ్ తెలంగాణ బ్యూరో :గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులను గుర్తించే విధంగా చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పేరిట గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించడానికి, ప్రతిభా గల క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ సౌందర్య, ఖేలో ఇండియా కోచ్ సంజీవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ మంగారెడ్డి, సిద్దిపేట్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చిన్నకోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చంద్లాపూర్ సర్పంచ్ శేఖర్, మాజీఎఫ్ సెక్రటరీ పాతూరి సుజాత, రామేశ్వర్ రెడ్డి, మాలతి, సువర్ణ లత, ఉప్పలయ్య, సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కోచులు, సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం -మహాలక్ష్మి స్మార్ట్ కార్డులతో కొత్త విధానం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణలో మహిళలకు అమలులో ఉన్న ఉచిత బస్ ప్రయాణానికి మరింత పారదర్శకత, సౌలభ్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టిసి) బస్సులలో ప్రయాణించే మహిళలకు త్వరలో 'మహాలక్ష్మి' స్మార్ట్ కార్డులు జారీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖ డేటాను ప్రామాణికంగా తీసుకుని తొలి దశలో తెల్ల రేషన్ కార్డులు కలిగిన సుమారు 5 లక్షల మంది మహిళలకు ఈ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. జూన్ 2వ తేదీ నుంచి ఈ విధానం పూర్తి స్థాయిలో అమలులోకి రానుందని సమాచారం. కార్డు ఎలా పొందాలి? బస్‌పాస్ కేంద్రాలు లేదా మీ-సేవా సెంటర్ లలో రూ.50 చెల్లించి స్మార్ట్ కార్డు పొందవచ్చు. కార్డు లేని వారు ఆధార్ కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చు. స్మార్ట్ కార్డు ద్వారా ప్రయాణ వివరాలు నమోదు అవుతాయి. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒక ముఖ్యమైనది. 'మహాలక్ష్మి' స్మార్ట్ కార్డు ప్రవేశపెట్టడం ద్వారా ప్రయాణికుల అసలు సంఖ్య, వినియోగం, ఖర్చులపై స్పష్టమైన డేటా అందుబాటు లోకి రానుంది. దీని వల్ల అక్రమ వినియోగం తగ్గే అవకాశ ముంది. అయితే, రూ.50 చెల్లించి కార్డు తీసుకోవాల్సి రావడంపై కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశముంది. ముఖ్యంగా పేద మహిళలకు ఇది కూడా భారం కావచ్చని భావిస్తున్నారు. అదే సమయంలో, కార్డు విధానం వల్ల భవిష్యత్తులో పూర్తిగా డిజిటల్ ధృవీకరణ వ్యవస్థకు మార్గం సుగమం కానుంది. మొత్తంగా చూస్తే, మహిళల ఉచిత ప్రయాణాన్ని సక్రమంగా అమలు చేయడమే ఈ కొత్త విధానం లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రభుత్వం అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశముంది.

# శేరిలింగంపల్లి డివిజన్‌లో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో

**-పాల్గొన్న..ప్రముఖ బిల్డర్ రాఘవరావు, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిరిడి సాయినాథుడు, మార్కండేయ స్వామి, సంతాన నాగదేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణం ప్రాంతీయ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. భక్తి, ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సక్రమంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ మహోత్సవంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, బద్దం కొండల్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రీకళతో పాటు కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్షికోత్సవ వేడుకలు నారాయణ గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూట్స్ నారాయణగూడ బ్రాంచ్ డిడి కాలనీ బ్రాంచ్



హైదరాబాద్ ఫిబ్రవరి 21 ( లోకల్ గైడ్ ప్రతినిధి)డీడీ కాలనీ మరియు నారాయణగూడ నారాయణ పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు 21/02/2026న నారాయణగూడ ఆర్టీసీ కళ్యాణ మండపంలో అత్యంత ఉత్సాహభరితంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా, క్రీడా మరియు సాంస్కృతిక రంగాలలోని ప్రతిభ, సృజనాత్మకత, విజయాలను ప్రదర్శించారు.కార్యక్రమం సాంప్రదాయ దీపప్రజ్వలనంతో ప్రారంభమై, ప్రిన్సిపాళ్లు శ్రీమతి సవిత గారు మరియు శ్రీమతి విశాఖ గారి స్వాగత ప్రసంగాలతో కొనసాగింది. తమ ప్రసంగాల్లో వారు విద్యాసంస్థ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జీఎం శ్రీ గోపాల్ రెడ్డి గారు, ఏజీఎం శ్రీ బాలపరమేశ్వర రావు గారు, ఆర్ & డి విభాగాధిపతులు శ్రీ మనోహర్ గారు, శ్రీమతి మీనా గారు, శ్రీమతి మహేశ్వరి గారు హాజరయ్యారు. కోఆర్డినేటర్లు శ్రీ ఆజాద్ గారు, శ్రీమతి



భవాని గారు, శ్రీమతి నూర్ గారు, శ్రీమతి రాధిక గారు పాల్గొన్నారు. ఇక ఈకిడ్స్ వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీమతి సిరిష గారు, శ్రీమతి ప్రవీనా గారు, ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీమతి మొబిన్ ఉన్నిసా గారు, శ్రీమతి నసీమ్ ఉన్నిసా గారు, హైస్కూల్ అకడమిక్ డీన్లు శ్రీ ప్రసన్న గారు, శ్రీ మహేష్గారు,పరిపాలనాధికారులు శ్రీ మల్లికార్జున రెడ్డి గారు, శ్రీ జుబేద్ గారు కార్యక్రమాన్ని అలంకరించారు. వారు విద్యార్థులకు ఉత్తేజభరితమైన సందేశాలు అందించి, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరేపించారు.

# మియాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం

**-రాజ్ మొహ్మద్ కుంటా వద్ద మృతదేహం లభ్యం**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం తో కలకలం రేగింది. క్రైమ్ నెంబర్ 281/2026 కింద బిఎన్ ఎస్ఎస్ చట్టం సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేశారు. 2026 ఫిబ్రవరి 19 ఉదయం సుమారు 9.00 గంటల సమయంలో సాయి నగర్, ఓల్డ్ హాఫీజ్‌పేట్ ప్రాంతంలోని రాజ్ మొహ్మద్ కుంటా వద్ద సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక నివాసి ఎం.డి.సత్తార్ పోలీసులకు తెలియజేశారు. మృతుడు ప్రాంతంలో తరచూ బిక్షాటన చేస్తూ వ్యర్థ కాగితాలు, బాటిళ్లు సేకరించే వ్యక్తిగా స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. సావిత కేసును నమోదు చేసి, తదుపరి దర్యాప్తును ఏఎస్ఐ గజేంద్ర నాయుడుకు అప్పగించారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల కేసు నమోదు వేగంగా జరిగింది. మృతుడి గుర్తింపు కోసం పోలీసులు స్థానికుల సహకారం కోరుతున్నారు. అనుమానాస్పద పరిస్థితులు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది.

# రాష్ట్రంలోని స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లకు స్టీమ్ రైస్ సరఫరా

**-35 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి, ఆహార నాణ్యత పెంపుకు కీలక నిర్ణయం**



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లకు స్టీమ్ రైస్ సరఫరా చేయాలని తెలంగాణ సివిల్ సప్లయ్స్ శాఖ నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత గణనీయంగా మెరుగుపడనుందని ఆ శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది విద్యార్థులు ఈ నిర్ణయం వల్ల లబ్ధి పొందనున్నారు. స్టీమ్ రైస్‌ను మిల్లులో ఆడించే ముందు ఆవిరితో ప్రాసెస్ చేయడం వల్ల గింజలు విరగకుండా దృఢంగా ఉంటాయి. దీంతో వండిన అన్నం రుచిగా, పొడిగా ఉండటంతో పాటు పోషక విలువలు కూడా మెరుగ్గా నిల్వ ఉంటాయి. సాధారణ బియ్యంతో పోలిస్తే స్టీమ్ రైస్ నాణ్యత అధికంగా ఉండటం వల్ల విద్యార్థులకు ఆరోగ్యకర మైన ఆహారం అందే అవకాశముంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార భద్రత దృష్ట్యా ముఖ్యమైన అడుగుగా భావించవచ్చు. సంక్షేమ హాస్టళ్లు పాఠశాలల్లో భోజన నాణ్యతపై తరచూ వినిపించే విమర్శలకు ఇది సమాధానంగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. స్టీమ్ రైస్ వాడకం వల్ల వ్యర్థం తగ్గడంతో పాటు నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతుంది. మొత్తం మీద ఈ నిర్ణయం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు, విద్యా వాతావరణ మెరుగుదలకు దోహదపడ నుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యా వర్గాలు స్వాగతిస్తున్నాయి.

# గ్రామీణ బాలికల సాధికారతకు కేజీబీవీలు బలమైన వేదికలు ,

**నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్,**




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా : గ్రామీణ బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ దృఢ సంకల్పానికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ పేర్కొన్నారు. బాలికల సాధికారత, నాణ్యమైన విద్య మరియు ఉన్నత లక్ష్యాల సాధనలో కేజీబీవీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు.శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో ల్యూమినస్ లీగ్ ఆఫ్ కేజీబీవీలు , ప్రేరణ కార్యక్రమం, ఎస్సెస్సీ & ఇంటర్ విద్యార్థుల సన్మానోత్సవం, పూర్వ విద్యార్థులు మరియు ఉత్తమ ఉద్యోగుల సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... , విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. నిరంతర శ్రమ, పట్టుదల, సమయపాలనతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో గొప్ప విజయాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువుల ఆశలను నెరవేర్చేలా చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూడడ. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఫలితాల సాధన దిశగా జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోందని, రానున్న ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ఆరో స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.కేజీబీవీల్లో చదివిన పూర్వ విద్యార్థినులు ఎంబీబీఎస్ సహా ఉన్నత విద్యను అభ్యసించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాలు పొందుతున్నారని తెలిపారు. కేజీబీవీలు బాలికలకు రక్షణ, ఆరోగ్యం, నాణ్యమైన విద్యా సదుపాయాలు, పోషకాహారం అందిస్తూ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి మాట్లాడుతూ జిల్లాలోని 20 కేజీబీవీల్లో విద్యార్థినులకు అందిస్తున్న విద్యా, వసతి, సహ పాఠ్య కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పూర్వ విద్యార్థినుల విజయాలు ప్రస్తుత విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని తెలిపారు.కేజీబీవీల్లో విధులు నిర్వహించే ఉద్యోగస్తులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వివిధ స్థాయి ఉద్యోగులను అదనపు కలెక్టర్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థుల విజయగాథలు మరియు సిబ్బంది ప్రతిభ కేజీబీవీ విద్యార్థుల అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సమగ్ర శిక్ష అభియాన్ ఫైనాన్స్ అధికారి మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, త్యాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, నూరుద్దీన్, శోభారాణి కిరణ్ కుమార్, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారుడడ



# రక్షణే కాదు,,సేవలోనూ ఖాకీలు ముందు వరుసలో

**-తల్లిదండ్రుల విన్నపానికి స్పందించి యువకుడికి మెరుగైన చికిత్స**

**-మానవత్వం చాటుకున్న జీడిమెట్ల పోలీసులు**




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతల లోను పోలీసులు ముందుంటారని జీడిమెట్ల పోలీసులు మరోసారి నిరూపించారు. మానసిక సమస్యతో బాధపడుతున్న 26 ఏళ్ల యువకుడికి తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు తక్షణ సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. యువకుడి పరిస్థితిని గమనించిన పోలీసులు ముందుగా అతనికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం తమ వాహనంలోనే యువకుడిని హైదరాబాద్‌లోని ఇన్స్ట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ కు తరలించారు. అక్కడ అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయించి, అతనికి మెరుగైన వైద్యసేవలు అందేలా వైద్య బృందాన్ని అభ్యర్థించారు. ప్రజల కష్టాలలో భాగస్వాములు కావాలని సిపి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలిచిన పోలీసుల సేవలను యువకుడి కుటుంబ సభ్యులు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా జీడిమెట్ల పోలీసుల ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# పిస్తా హౌస్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 21.(లోకల్ గైడ్). సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి కానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పిస్తా హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ ను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు కోట్లాది రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు.నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.సూపర్ స్మార్ట్ సిటీ తో పాటు గ్రీన్ సిటీగా చేస్తామని అన్నారు.హైదరాబాద్ కు దీటుగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.చెత్త రహిత సిటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీసుకునే విధంగా రెండు సంవత్సరాల కాలంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పిస్తా హౌస్ బ్రాంచ్ ను నల్గొండలో కూడా ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇటికల మంగమ్మ శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, పిస్తా హౌస్ నిర్వాహకులు కొణతం నాగిరెడ్డి, వినయ్ రెడ్డి, మిథున్ రెడ్డి, నవ కిషోర్ రెడ్డి, కొణతం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా సైబరాబాద్ పోలీసులు

**-అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం..డిసిపి సృజన కరణం**



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రత కోసం విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుండి 20 వరకు విస్తృత చర్యలు చేపట్టినట్లు డీసీపీ సృజన కరణం తెలిపారు.ఈ వారం షి టీమ్స్ మొత్తం 192 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాలలో అసభ్య ప్రవర్తనకు పాల్పడిన 54 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 43 మందిపై కేసులు నమోదు చేసి, మిగతావారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళల నుండి అందిన 13 ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రత్యేక రాత్రి దాడులలో 14 మంది సెక్స్ వర్కర్లు, ముగ్గురు ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకుంది. మూడు పీటా కేసులలో ఏడుగురిని అరెస్ట్ చేసి, నలుగురు బాధితులను రక్షించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఒక స్పా సెంటర్‌పై కేసు నమోదు చేశారు. కుటుంబ విభేదాల పరిష్కారంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు కీలకంగా పనిచేసి, 28 కుటుంబాలను మళ్లీ కలిపాయి. అదేవిధంగా, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సమన్వయంతో నిర్వహించిన 'ఉమెన్స్ డే సేఫ్టీ బూట్ క్యాంప్'లో సుమారు 50 మంది ఉద్యోగినులకు ఆత్మరక్షణ, పని ప్రదేశ భద్రతపై అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, సైబర్ వేధింపులు తదితర అంశాలపై 3,852 మందికి చైతన్యం కల్పించారు.మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, సైబర్ మోసాల ఫిర్యాదులకు 1930 నంబర్లను వినియోగించా లని అధికారులు సూచించారు.

# బాలసదనం,వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన జడ్జి



నారాయణపేట ఫిబ్రవరి 21::లోకల్ గైడ్,:నారాయణపేట జిల్లా కేంద్రం లోని బాలసదనం, వృద్ధాశ్ర మం లను శనివారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ తనిఖీ చేశారు.తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, నారా యణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలోని బాల సదనం మరియు వృద్ధాశ్రమం లను నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్ధులను ఆశ్రమ నిర్వాహకులు మంచిగా చూసుకోవాలని వారికి మౌలిక సౌకర్యాలు, ఆరోగ్య పరీక్షలు సక్రమంగా చేయించాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. రోజువారీ ఆహార దిన పట్టికను పరిశీలించి, వాటి ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ శుభ్రంగా ఉంచాలన్నారు. తదనంతరము పిల్లలకు మరియు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆకట్టుకున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అర్ధరాత్రి వరకు కొనసాగిన పోటీలు

**ప్రీ క్వార్టర్ ఫైనల్ చే ఆరిన నారాయణపేట జిల్లా మహిళల,పురుషుల జట్లు**

నారాయణపేట ఫిబ్రవరి 21(లోకల్ గైడ్:మక్తల్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలు ఆకట్టుకుంటు న్నాయి. గ్రామాల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి దేశానికి నైపుణ్యం గల క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ లో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ డిగ్రీ కళాశాల మైదానంలో నిన్నటి నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమ య్యాయి అర్ధరాత్రి వరకు మ్యాచ్ లు కొనసాగా యి.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 66 టీంలు సుమారు 1200మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నా రు.నారాయణపేట జిల్లాలో మొదటిసారిగా మక్తల్ పట్ట ణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈపోటీలు విజయవంతం కోసం నారాయణపేట జిల్లా యువజన క్రీడ సమైక్య ఆధ్వ ర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



**ఆకట్టుకున్న నారాయణపేట జిల్లా మహిళ,పురుషుల టీంలు**

నారాయణపేట జిల్లా మహిళల, పురుషుల జట్లు ఆడిన మ్యాచ్ లను అద్భు తంగా ఆడి అన్ని ఆటలో ప్రత్యర్థ టీంలను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నా యి.ఉత్కంఠభరితంగా జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాభిమా నులు పెద్దఎత్తున తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహించా రు.మ్యాచ్ లను తిలకిం చడానికి వచ్చిన అభిమానుల కోసం గ్రౌండ్ లో ప్రత్యేక ఏర్పా ట్లను జిల్లా యూవజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పా టు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి వెంకటేష్ శెట్టి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెట రీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పిడి లు నర్సిములు, రత్న య్య,బాలరాజ్ గౌడ్, వెంకట ప్ప,రామకృష్ణ రెడ్డి,అనంత సేన,ఊసు రవి,శ్రీధర్ గౌడ్, సాయినాథ్,మౌలాలి,రాజేశ్వరి, పరంజ్యోతి,రాజశేఖర్, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్, ఈశ్వర్,నరేష్,రూప,స్వరూప,రేణుక,పర్వీన్ బేగం మిగితా పిఈటి లు పాల్గొన్నారు.

# వికారాబాద్ అనంతగిరిలో ఏపీ, తెలంగాణ డిసిసి అధ్యక్షులకు పది రోజుల శిక్షణా శిబిరం ప్రారంభం

– సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమం భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ – (డిసిసి) అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరం





లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అనంతగిరి కొండల్లో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హాజరయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గారు,సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి



గారు, ఏఐసీసీ ఇంచార్జీ కార్యదర్శి సచిన్ సావంత్ గారు, మంత్రులు శ్రీధర్ బాబు గారు,పొన్నం ప్రభాకర్ గారు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కేడర్ శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లే వారధులని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "సంఘటన సృజన్" కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సమన్వయం, క్రమశిక్షణ, కార్యాచరణతో ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పరస్పర అనుభవాలను పంచుకుంటూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు.సంఘటన సృజన్ ప్రోగ్రామ్ చైర్మన్ ఆధ్వర్యంలో, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడుతోంది. పది రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు.ఈ శిబిరం ద్వారా ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత పటిష్టమవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అగ్నిప్రమాదాల నివారణకు స్వచ్ఛ ఆటో కార్మికుల సహకారం కీలకం

-బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బాలానగర్ ప్రాంతంలో ఇటీవలి కాలంలో రోడ్ల పక్కన పేరుకుపోతున్న వ్యర్థాలకు నిప్పంటించడం వల్ల అగ్నిప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ తరపున ఎస్ఎఫ్ఓ నాగరాజు పాల్గొని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్ల వెంట కుప్పలుగా పేరుకుపోయిన చెత్తకు నిప్పు అంటించడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆయన తెలిపారు.స్వచ్ఛ ఆటో కార్మికులు చెత్తను రోడ్ల పక్కన వదిలేయకుండా నిర్దేశిత డంపింగ్ పాయింట్లకు సమయానుకూలంగా తరలించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో అగ్నిప్రమాదాలపై ప్రత్యేక అప్రమత్తత పాటించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలను కూడా ఈ సందర్భంగా చర్చించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు అందించారు. పారిశుద్ధ్య కార్మికులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, అగ్నిప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఆకాష్ నాయక్

విద్యార్థి హక్కుల కోసం విస్తృతంగా పోరాటం కొనసాగిస్తా.ఆకాష్ నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్)నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి.రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థి ప్రతినిధులు, నాయకులు పాల్గొని మహాసభలు విజయ వంతం చేశారు.మహాసభల సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా సేవలందిస్తున్న ఆకాష్ నాయక్‌ను ఆయన చేసిన నిరంతర కృషి, విద్యార్థి సమస్యలపై చురుకైన పోరాటాలను గుర్తించి రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ మరియు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం, ఫీజుల భారం తగ్గింపు వంటి అంశాలపై మరింత చురుకుగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఆయన ఎన్నిక పట్ల రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. యువ నాయకత్వంతో రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


## గుడి నిర్మాణానికి భారీ విరాళం

# లక్ష్మీదేవునిపల్లి గుడికి 1,50,000 విరాళం అందించిన దిలీప్ శర్మ



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొందుర్గు మండలం లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో ఘనంగా నిర్మాణం జరుగుతున్న గణపతి, అభయ ఆంజనేయ, శివాలయం, రామాలయం, నవగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా దేవాలయ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతూ దిలీప్ శర్మ గారు రూ.1,50,000 (ఒక లక్ష యాభై వేల రూపాయలు) మహా విరాళంగా అందజేశారు.గ్రామ ఆధ్యాత్మిక చరిత్రలో నిలిచిపోయే విధంగా అందించిన ఈ విరాళం ఆలయ నిర్మాణ పనులు, గోపుర నిర్మాణం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, మహోత్సవ ఏర్పాట్లకు ఎంతో బలాన్నిచ్చేలా ఉందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు."దేవాలయ సేవ అనేది దైవ సేవతో సమానం. ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందించి గ్రామ ఆధ్యాత్మిక వికాసానికి చేయూతనివ్వడం అత్యంత ప్రశంసనీయం" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.దిలీప్ శర్మ గారి ఈ సేవాభావం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఆయనకు దైవ కృప లభించాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ, గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.లక్ష్మీదేవుని పల్లి గుడి నిర్మాణంలో ఇది ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని,



ఖమ్మం : లోకల్ గైడ్: కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి కలిసి జిల్లాలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేసి, ఎంపీ నిధుల పనుల పురోగతి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.

# ప్రజల అంచనాలకు అనుగుణంగా గ్రామ పరిపాలన అందించాలి

## కలెక్టర్ సిక్తా పట్నాయక్.




నారాయణపేట ఫిబ్రవరి 21:లోకల్ గైడ్,:కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఓరియంటేష న్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పం చులు సద్వినియోగం చేసు కుని ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ తమ గ్రామాలలో మంచి పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించా రు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నూతనంగా ఎన్ని కైన సర్పంచుల 3వ , 4వ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ముగింపులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరయ్యా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది డిసెం బర్ 17 వరకు జిల్లాలో మూడు విడతలలో సర్పం చుల ఎన్నికలను పూర్తి చేశామని తెలిపారు. అదే నెల 24 న స్వయాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని కోస్గి పట్టణంలో కొత్తగా ఎన్నికై న నారాయణ పేటజిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని సర్పంచులను సన్మానించా రు. కొత్తగా ఎన్నికైన సర్పం చులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఓరియంటే షన్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగానే మన జిల్లా కేంద్రంలోనూ ఓరియం టేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించుకున్నాం అని ఆమె చెప్పారు. 5 రోజుల పాటు నిర్వహించినా ఈ శిక్ష ణా కార్యక్రమంలో సీనియర్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు 2018 పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి స్థాయిలో అవ గాహన కల్పించి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, అధికా రాలు గురించి వివరించారని తెలిపారు. మున్ముందు మరి న్ని శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించుకుందాం అని ఆమె తెలిపారు. వేసవి కాలంలో వర్షాకాలంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు తాగు నీరు తదితర అంశాల గురిం చి సర్పంచుల అవగాహన కలిగి ఉండాలన్నారు. తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ లో తరలించాలని గ్రామాలు పారిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులకు ఎంతమంది లేబర్ వస్తున్నారో పరిశీలించాలని గ్రామాలలో సిసి రోడ్లు డ్రెయి న్లు 100శాతం నిర్మించేలా , బాల్య వివాహాలు అరికట్టాలి సర్పంచులు చొరవ తీసుకోవా లని అన్నారు.గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.దేశ అభిరుద్ది గ్రామం నుంచే ప్రారంభమవు తుంది కాబట్టి గ్రామాలు అభి వృధి చెందాలంటే సర్పంచూ ల పాత్ర ముఖ్యమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సర్పంచు లకు తెలిపారు.కుల మత పార్టీ లకు అతి తంగా గ్రామా లను అభివృధి పరుచుకో వాలని సూచించారు. భారత దేశం లో ఇద్దరికీ మాత్రమే పార్టీ లకు సంబంధం లేకుండా ఎన్నుకుంటారని ఒక్కటి రాష్ట్రపతి ని ఇంకొకరు సర్పం చని తెలిపారు. పిల్లలకు చెడు వేసినాలకు దూరంగా ఉండేట ట్లు చూడాలని, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రాభుత్వాలు విద్యార్థి విద్యార్థినులకు ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చాయని సూచించారు. భేటీ బచ్చవు భేటీ పాడావ్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో ఒక మంచి కార్యక్ర మం ద్వారా గ్రామానికి పోలీ సు వస్తారని, ప్రతి గ్రామం లో ఓ ఫిర్యాదుల బాక్స్ ను ఏర్పా టు చేస్తామని అలాగే ఊర్లలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినచో పోలీసు లకు సమాచారం ఇవ్వాలని, బాల్య వివాహలను అరికట లని బాల్యవివాహాన్ని సమ ర్థించారాదు అని సూచించా రు. అనంతరం సర్పంచ్ లకు సర్టిఫికెట్ లు అందజేసి నారు.ఈ సమావేశంలో డి .పి.ఓ.సుధాకర్రెడ్డి,సర్పంచ్ లు, సి.ఐ.ఎస్.ఐ.లు ఎంపీడీ వో శ్రీధర్ రమేష్ ,సుదర్శన్, ఎంపిఓ ధన్వాడ వెంకటేశ్వర్ రెడ్డి ,ఏపీవోమొగులప్ప ,ఎంపీవో పావని ఉదయ్ ప్రసన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 ( లోకల్ గైడ్ ) ఫిబ్రవరి 27 నుండి మార్చ్ 11 వరకు జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశంకు శనివారం ముఖ్యఅతిథిగా ధర్మపురిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు.ధర్మపురిలోని ప్రతిష్టాత్మక క్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లో జరిగే బ్రహ్మోత్సవాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సమయంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని అందుకు అధికారులు అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొదటగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులను బ్రహ్మోత్సవాలకు సంబంధించి గతంలో ఏర్పాట్ల అనుభవాలు ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్ల గురించి శాఖ వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

తేది 27.02.2026 నుండి 11.03.2026 వరకు 13 రోజుల పాటు జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం మరియు ఇతర దేవాలయాల అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేశారని వీటితో పాటు ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధికి మరియు జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేశారాని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### ధర్మపురి క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఆయన పేర్కొన్నారు.

ఉత్సవాల సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, శుద్ధమైన ఆహారం, వైద్యసేవలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా తాత్కాలిక వైద్యశిబిరాలు, అంబులెన్స్ సదుపాయాలు 24 గంటలు అందుబాటులో ఉండాలని చెప్పారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వారికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు పారదర్శకంగా, పరిశుభ్రంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది నిరంతరం శుభ్రత పనులు చేపట్టాలని కోనేరు వద్ద, గోదావరి పుణ్య స్నానాల వద్ద ప్రధాన ఆలయం వద్ద శానిటేషన్ చేయాలని ఆదేశించారు. గోదావరి నదిలో బ్రహ్మ, సత్యవతి గుండాలు ఉన్నందున భక్తులు పుణ్యస్నానాలు చేసేటప్పుడు లోతు ప్రదేశాలకు వెళ్ళకూడదని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే 45 మంది గజ ఈతగాళ్ళకు రేడియం తో గల టి – షర్ట్స్ అందుబాటులో ఉంచుతూ 3 షిఫ్ట్ లలో పహారా కాయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది త్రాగు నీరు అవసరం మేరకు భక్తులకు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా 24 గంటలు ఉండే విధంగా చూడాలని, రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని ముందస్తుగా ముందస్తుగా పెద్ద జనరేటర్లు ప్రధాన ఆలయం వద్ద మరియు డోలోత్సవం వద్ద ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రతా పరంగా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు జగిత్యాల జిల్లా డిపోలతో పాటు ఇతర డిపోలతో సమన్వయం చేసుకుంటూ అదనపు 15 బస్సు సర్వీసులు 24 గంటలు నడిపి భక్తుల రాకపోకలకు సౌలభ్యం కల్పించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు, రైస్ మిల్లర్లు, వ్యాపారస్తులు, ప్రముఖులు మరియు వక్తకులు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా ప్రతిరోజు లక్ష మందికి నిత్యన్నదానం, త్రాగునీరు ఏర్పాట్లకు, ఇతర ఏర్పాట్లకు భక్తులకు సేవలందించాలని కోరారు. శాఖల మధ్య సమన్వయం కీలకమని, ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే బ్రహ్మోత్సవాలు విజయవంతంగా, ఆదర్శవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో అన్ని శాఖల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉంటూ ఎటువంటి లోపాలు లేకుండా, ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.



### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

ధర్మపురిలో జరిగే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఆధ్యాత్మిక వేడుకలని తెలిపారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు ఈ ఉత్సవాలకు హా ఈ సంవత్సరం10% నుండి 20% భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ఈ నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చలువ పందిర్లు, టెంట్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, అన్నదానాల వద్ద క్యూ లైన్ ల ఏర్పాటు, భక్తులుకు అర్థం అయ్యే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎ౫ూ ల దర్శనానికి ప్రత్యక క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న రోజులు ౫×ఎజు వచ్చేలా రాజుణ స్క్రీన్ లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పోలీస్ శాఖకు సూచించారు. పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు జగిత్యాల జిల్లా డిపోలతో పాటు ఇతర డిపోలతో సమన్వయం చేసుకుంటూ అదనపు 15 బస్సు సర్వీసులు 24 గంటలు నడిపి భక్తుల రాకపోకలకు సౌలభ్యం కల్పించాలని కోరారు. 120 మంది స్పెషల్ మున్సిపల్ సిబ్బంది, 20 చలివేంద్రాలు, 4 ట్యాంక్ ల తాగునీరు, 2 మొబైల్ మరుగుదొడ్లు, చెత్తకుండీలు, స్నాన ఘాట్లు, విశ్రాంతి మండపాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని, ప్రధాన ఆలయం, కోనేరు, గోదావరి నది తీర ప్రాంతాల్లో మరియు డ్రైనేజి ల వద్ద 2+2 ట్రాక్టర్లతో శానిటేషన్ చేయాలని, మున్సిపల్ మరియు సంబంధిత శాఖలకు ఆదేశించారు. పారిశుధ్యంపై ఎలాంటి రాజీ పడకూడదని, ప్రతి రోజు పరిశుభ్రత పనులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. చెత్త సేకరణకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని తెలిపారు. వైద్యశాఖ అధికారులు తాత్కాలిక 5 వైద్య శిబిరాలు 3 షిఫ్టులో ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలు 24 గంటలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. 108 అంబులెన్స్ సదుపాయాలు 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉండాలని, తాగునీటి నాణ్యతపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, ప్రధాన ప్రదేశాల్లో సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించాలని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా భద్రతా పర్యవేక్షణ పెంచాలని, భక్తుల సౌకర్యార్థం సమాచార కేంద్రం, అనౌన్స్మెంట్ సెంటర్ ల ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని భక్తులకు సహకారం అందించాలని కోరారు. అగ్నిమాపక శాఖ వారు 1 అగ్నిమాపక వాహనం, ఇతర అత్యవసర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆర్&బి శాఖ వారు 3 రథాల ఫిట్నెస్ పరీక్ష చేయాలని తెలిపారు. ప్రతి శాఖ తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తే బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించగలమని తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతలే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమయం తక్కువగా ఉన్నందున చేపట్టిన పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అవసరం ఉన్న మరియు చేపట్టాల్సిన పనులు రేపటిలోగా గుర్తించి అంచనాలు రూపొందించుకొని మంజూరు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ

ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంతో పాటు అన్ని ఆలయాల్లో, గోదావరి తీరం వెంట, బస్టాండ్ వద్ద, జాతర మైదానం వద్ద 350 మంది పోలీసులను నియమించి 24 గంటల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతర జరుగుతున్న రోజుల్లో ఎ౫ూ రూట్స్, ప్రధాన ఆలయం, గోదావరి నది దారులు, యాత్రికుల వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరించుట, ప్రత్యేక మహిళా పోలీసు విభాగం (షీ టీమ్స్ ), పట్టణ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాట్లు, పెట్రోలింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్విక్ రెస్పాన్స్ టీమ్, డిజాస్టర్ టీమ్, ఫైర్ మరియు ఫిషరింగ్ వారితో పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుని ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుస్తూ ప్రణాళికలు రచించి ఘనంగా జాతర నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

అలాగే ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం వల్ల రాబోయే 2027 గోదావరి పుష్కరాలకు అనుభవాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అందుకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల సూచనలతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని చేయాలని తెలిపారు.

### అనంతరం సంక్షేమ శాఖ మంత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడపత్రికను, ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు


ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా అధికారులు, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వి. నాగలక్ష్మి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం చైర్మన్ జె. రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సి.ఎచ్ లావణ్య, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, దేవస్థానం కమిటీ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల విశ్వాసంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ ప్రారంభోత్సవం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్) వినియోగదారులకు నాణ్యమైన వస్తువులతో సేవలందించి వ్యాపారంలో ఆర్థికంగా ఎదగాలని అన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలో కేశంపేట రోడ్డులో రాజేష్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నడికూడ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ సర్పంచ్లు ప్రశాంత్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి,రంగయ్య గౌడ్ బీఆర్ఎస్ మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి,శ్రీశైలం యాదవ్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.



## యువత వ్యాపారరంగంలో వృద్ధి చెందాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజన్న**



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణంలోని కేశంపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధి సాధించి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వ్యాపారంలో నిబద్ధత, నాణ్యత, నమ్మకం ఉంటే తప్పకుండా విజయాలు సాధించవచ్చని సూచించారు. శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం రోజురోజుకూ అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, అనిత రఘునాథ్, మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, నాయకులు రవి యాదవ్, అశోక్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్ సాయినగర్‌లో గురు రవిదాస్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**-ముఖ్య అతిథిగా బీజేపీ నాయకుడు మారబోయిన రవి కుమార్ యాదవ్**







శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో సమతామూర్తి, జగత్ గురువు శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ విగ్రహ ప్రతిష్టాపన మొదటి రోజు మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..సమాజంలో సోదరభావం, సమానత్వం, శాంతి కోసం పరితపించి తన జీవితాన్ని అంకితం చేసిన గురు రవిదాస్ బోధనలు సర్వకాలిక మైనవని, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమాజంలో ఐక్యత, సామరస్యానికి దోహదపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ మోచి సంఘం సభ్యులు నాందేవ్, విశ్వనాథ్, తుకారాం, నర్సింగ్, హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ నాయకులు రాజు గౌడ్, శివ, అశోక్, స్థానిక బస్తీ వాసులు ఆకాష్, నాగ మల్లేష్, శ్యామ్, కిరణ్ తదితరులు హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## టీడీఆర్‌పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలోని స్థానిక పీఎస్ఆర్ రోడ్ ప్రాంత ప్రజలకు టీడీఆర్‌పై అవగాహన కల్పించేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.టీడీఆర్ అంటే ఏమిటి? దాని ఉద్దేశ్యం ఏమిటి? అనే అంశాలపై స్థానికులకు వివరంగా తెలియజేయడం కోసం సమీక్ష నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ వసుంధర ఆధ్వర్యంలో టీడీఆర్ విధానం, దాని ప్రయోజనాలు, అమలు విధానం గురించి ప్రజలకు సమగ్రంగా వివరణ ఇచ్చారు.ప్రాంత అభివృద్ధి ప్రణాళికల అమలులో టీడీఆర్ ముఖ్య పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ విధానం గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి టి.హరీష్ రావును కలిసిన -బీఆర్ఎస్ నాయకులు సంతోష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గ్రేటర్ హైదరాబాద్‌లో జరగబోయే కార్పొరేటర్ ఎన్నికల నేపథ్యంలో కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి టి.హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని సంతోష్ ముదిరాజ్ కోరారు. ఈ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన హరీష్ రావు, పార్టీని నమ్ముకుని కష్టపడే వారికి న్యాయం చేయాలని మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ఎప్పుడూ సూచిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, డివిజన్ ప్రజలకు అండగా ఉండాలని సంతోష్ ముదిరాజ్‌కు సూచించినట్లు తెలిపారు.పార్టీ ప్రతిష్టను కాపాడుతూ నిబద్ధతతో పనిచేసే వారికి తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సంతోష్ ముదిరాజ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెప్ప బాలరాజ్, లక్ష్మణ్, వెంకటరెడ్డి, మల్లేశం, గిరి యాదవ్, అంజద్ భాయ్, షబ్బీర్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు

తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఫ్సీ ) ఆధ్వర్యంలో

ఆర్థిక సహాయ పథకం (ఎకనామిక్ సపోర్ట్ స్కీం ) క్రింద పథకము 202526

వికారాబాద్ జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి శ్రీమతి ఎస్ రాజేశ్వరి



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లాప్రతినిధి :1) మైనారిటీ యువతకు ఈ-స్కూటర్ల పంపిణీ (పైలట్ ప్రాజెక్ట్)మైనారిటీ యువత (పురుషులు) ఆర్థికంగా బలోపేతం కావడానికి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ-స్కూటర్ల పంపిణీ పథకం అమలులో ఉంది.ఈ పథకంలో ఈ-స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు రూ.1.50 లక్షలు కాగా, అందులో 80% సబ్సిడీ (రూ.1.20 లక్షలు) ప్రభుత్వం అందిస్తుంది. మిగిలిన 20% (రూ.30,000/-) లబ్ధిదారుడి వాటాగా ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులను ఉబర్ / రాపిడో / ఓలా వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి.

**ఆన్‌లైన్ దరఖాస్తుల వివరాలు**

**ఈ పథకం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు 20-02-2026 ఉదయం 10:30 గంటల నుండి 01-03-2026 రాత్రి 11:59 గంటల వరకు వెబ్‌సైట్ http://tsobmms.cgg.gov.inలో స్వీకరించబడతాయి.**

ఈ-స్కూటర్ల ముస్లిం కమ్యూనిటీ సర్టిఫికేట్మైనారిటీ కమ్యూనిటీ సర్టిఫికేట్.ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు)లను చిరునామా ఆధారంగా తప్పనిసరిగా సమర్పించాలి.దరఖాస్తుదారుని వయస్సు 21 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండాలి. దరఖాస్తుదారు కనీస విద్యార్హతగా 10వ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలి, దరఖాస్తుదారుని డ్రైవింగ్ లైసెన్సు (జీరో కేసెస్ ), పాన్ కార్డు మరియు గత 5 సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఫ్సీ ) ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా ఉండాలి.ఈ అవకాశాన్ని వికారాబాద్ జిల్లాలోని అర్హులైన ముస్లిం మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారిణి శ్రీమతి ఎస్ . రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 ( లోకల్ గైడ్ ) :జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం వచ్చేనెల మార్చి 14 తేది నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్ష సెంటర్లలో పూర్తి వసతి ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ౹ాజ విధులు నిర్వహించే సూపరింటెండెంట్ లకు డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారం రోజున ×ఖాజ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు(20) కేటాయించబడిన సియస్(68) లు మరియు డీఓ(68) లు, కస్టోడియన్లు (8), వాహన ఇంచార్జిలు (20) హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరగాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి చరవాణి ల అనుమతి ఇవ్వకూడదని, ప్రతిఒక్కరు ఐడి కార్డు వేసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, కూర్చోవడానికి సరిపడా బెంచీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు అప్రమత్తంగా పనిచేయాలని పేర్కొన్నారు.విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా రవాణా సౌకర్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా పరీక్షల విభాగం డైరెక్టర్ నరేందర్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఉన్న నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రస్తుత సంవత్సరానికి టైం టేబుల్ విషయం ఖచ్చితంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని , పరీక్ష కేంద్రాల నిర్వహణలో గాని , ప్రశ్న పత్రాల నిర్వహణలో గాని వాటి సరఫరా నిర్వహణలో గాని ఎలాంటి నియమాలు పాటించాలో తెలిపారు. హాల్ టికెట్ నెంబర్ విషయంలోగాని , ౹ాఏ= షీట్ విషయాలు గానీ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పరీక్షల అనంతరం ఓఎంఆర్ షీట్లు గాని , మిగిలిన ప్రశ్న పత్రాలను గాని ఏ విధంగా బట్వాడా చేయాలి అనే విషయాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సంతకాలు ఎవరెవరు ఎక్కడెక్కడ చేయాలి అనే విషయాల మీద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్సర్ స్క్రిప్ట్స్ మీడియంవైస్, సబ్జెక్టు వైస్ , సెంటర్ వైస్ రెడీ చేసుకుని బ్రౌన్ పేపర్ తో ప్యాక్ చేసి అన్ని వివరాలు సరి చూసుకున్నాకే బట్వాడా చేయాలని తెలిపారు. సోషల్ మీడియా విషయంలో అత్యంత జాగ్రత్త ఉండాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా ౹ాఎఎ= లో జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ (5 స్టార్ రేటింగ్) సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలు మరియు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రాము, జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా కోఆర్డినేటర్స్ లు, మండల విద్యాధికారులు, సియస్ లు, డీఓలు, కస్టోడియన్లు, వాహన ఇంచార్జిలు జిల్లా కోఆర్డినేటర్స్ లు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత క్లిష్టమైన సెరిబెల్లార్ ట్యూమర్ మెదడు శస్త్రచికిత్సతో

### ఓ యువకుడి ప్రాణాలు కాపాడిన మలక్ పేట్, యశోదా హాస్పిటల్స్ న్యూరో సర్జరీ వైద్యబృందం

### - తన ప్రస్తుత పరిస్థితిని మీడియా ఎదుట వివరించిన బాధితుడు




మహబూబ్ నగర్ ఫిబ్రవరి 21 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మెదడులోని సెరిబెల్లార్ ప్రాంతంలో ఏర్పడే క్లిష్టమైన గడ్డలు (ట్యూమర్లు) తీవ్రమైన నర సంబంధ సమస్యలకు కారణమవుతాయి. ఈ ప్రాంతం శరీర సమతుల్యత, కదలికల సమన్వయం, చూపు వంటి కీలక విధులను నియంత్రించే భాగం కావడంతో, ఇక్కడ ఏర్పడే గడ్డల వల్ల దీర్ఘకాలిక తలనొప్పులు, తల తిరగడం, చూపు మందగించడం, తరచూ వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి సాధారణంగా మెదడులో ఒత్తిడి పెరగడం (×అఎతీఖుంవస ×తీఖఎతీఖఅఖుశ్రీ ౹ాతీవంంబతీవ) మరియు ముఖ్యమైన నర భాగాలపై ఒత్తిడి పడటంవల్ల కలుగుతాయి. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితులను నిర్వహించడానికి సకాలంలో నిర్ధారణ, ఖచ్చితమైన న్యూరో ఇమేజింగ్, అధునాతన మైక్రో సర్జికల్ నైపుణ్యం, అలాగే శస్త్రచికిత్సకు ముందు మరియు తరువాత అప్రమత్తమైన క్రిటికల్ కేర్ అత్యంత అవసరం.ఇటీవల యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లోని న్యూరోసర్జరీ వైద్య బృందం ఒక అత్యంత క్లిష్టమైన కేసులో 35 ఏళ్ల యువకుడికి విజయవంతంగా చికిత్స అందించి ప్రాణాలను కాపాడింది. అతనికి ఎడమ వైపు సెరిబెల్లార్ స్పేస్ ఆక్యుపయింగ్ లెషన్ (౹ాఖా) ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. తీవ్రంగా పెరుగుతున్న నర సంబంధ లక్షణాలతో బాధపడుతున్న ఈ రోగికి అత్యవసర శస్త్రచికిత్స అవసరమైంది. సకాలంలో పూర్తి వైద్య మూల్యాంకనం, శస్త్రచికిత్సకు ఖచ్చితమైన ప్రణాళిక, మరియు సమగ్ర న్యూరో క్రిటికల్ కేర్ ద్వారా వైద్యులు గడ్డను సురక్షితంగా తొలగించి అత్యుత్తమ నర సంబంధ ఫలితాన్ని సాధించారు.మహబూబ్‌నగర్ జిల్లా చెందిన 35 ఏళ్ల యువకుడు శ్రీ రాథ్లావత్ హరిలాల్ గారు, గత రెండు నెలలుగా తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, ఒక వారం నుంచి కుడి కంటిలో చూపు మందగించడం, వాంతులు వంటి సమస్యలతో 21122025న యశోదా హాస్పిటల్స్, మలక్‌పేట్‌లో చేరారు. బయట ఆసుపత్రిలో చేసిన ఎంఆర్ఐ మెదడు స్కాన్‌లో ఎడమ వైపు సెరిబెల్లార్ ప్రాంతంలో గడ్డ ఉన్నట్లు గుర్తించడంతో, తదుపరి చికిత్స కోసం యశోదా హాస్పిటల్స్‌కు రిఫర్ చేశారు.నిర్ధారణ ఎడమ వైపు సెరిబెల్లార్ స్పేస్ ఆక్యుపయింగ్ లెషన్ చేసిన చికిత్సలు వివరమైన క్లినికల్ పరీక్షలు మరియు ప్రీ-అనస్థీషియా మూల్యాంకనం అనంతరం, న్యూరోసర్జరీ బృందం శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించింది. 24122025న జనరల్ అనస్థీషియా కింద ఎడమ వైపు సబ్-ఆక్సిపిటల్ క్రానియోటమీ చేసి సెరిబెల్లార్ గడ్డను పూర్తిగా తొలగించే శస్త్రచికిత్స చేశారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డా. శ్రీనివాస్ బొట్ల, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, అనుభవజ్ఞులైన అనస్థీషియా మరియు క్రిటికల్ కేర్ బృంద సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో గడ్డను పూర్తిగా తొలగించి, నమూనాను హిస్టోపాథాలజీ పరీక్షకు పంపించారు.

### శస్త్రచికిత్స అనంతరం రోగిని న్యూరో ఐసీయూలో పర్యవేక్షణలో ఉంచారు.

శస్త్రచికిత్స అనంతర కాలం ప్రశాంతంగా సాగిందినాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేసినందువల్ల రోగి చైతన్యంగా ఉండి స్థిరంగా ఉన్నారు ఎలాంటి న్యూరోలాజికల్ లోపాలు కనిపించలేదు తొందరగా నడక, ఫిజియోథెరపీ ప్రారంభించారుయాంటీబయోటిక్స్, మెదడు వాపు తగ్గించే చికిత్సలు, యాంటీ ఎపిలెప్టిక్స్, నొప్పి నివారణ మందులు, వాంతుల నివారణ మందులు మరియు సహాయక చికిత్సలతో రోగిని సమగ్రంగా పర్యవేక్షించారు. వరుస వైద్య పరీక్షల్లో రోగి నర సంబంధంగా స్థిరంగా కోలుకుంటున్నట్లు నిర్ధారణ అయ్యింది.వైద్యుల అభిప్రాయాలు“సెరిబెల్లార్ ప్రాంతంలో ఏర్పడే ట్యూమర్లు సాధారణంగా తలనొప్పి, వాంతులు, తల తిరగడం, చూపు సమస్యలతో బయటపడతాయి. ఇవి మెదడులో ఒత్తిడి పెరగడం వల్ల వస్తాయి. ఈ తరహా కేసుల్లో శస్త్రచికిత్సే ఖచ్చితమైన చికిత్స. ఈ కేసులో సకాలంలో తీసుకున్న నిర్ణయం, ఖచ్చితమైన మైక్రో సర్జికల్ విధానం, మరియు శస్త్రచికిత్స అనంతర జాగ్రత్తైన సంరక్షణ వల్ల ఎలాంటి నర సంబంధ లోపాలు లేకుండా రోగి కోలుకోవడం సాధ్యమైంది.”డా. శ్రీనివాస్ బొట్ల, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ఫలితంరోగి నర సంబంధంగా పూర్తిగా స్థిరంగా ఉండి, సాధారణ శరీర పరిస్థితులతో గాయం బాగా మానడంతో 26122025న మందులు మరియు ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ చేశారు.యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందనఈ కేసు ద్వారా మెదడుకు సంబంధించిన క్లిష్టమైన మరియు సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పడే ట్యూమర్లను సమర్థవంతంగా శస్త్రచికిత్స ద్వారా తొలగించడంలో యశోదా హాస్పిటల్స్‌కు ఉన్న ఉన్నత స్థాయి న్యూరోసర్జికల్ నైపుణ్యం మరోసారి స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా సెరెబెల్లం (ఛవతీవఎవశ్రీశ్రీబఎ) ప్రాంతంలో ఏర్పడే ట్యూమర్లు శరీర సమతుల్యత, కదలికల నియంత్రణ, చూపు వంటి కీలక నర వ్యవస్థల సమీపంలో ఉండటంతో, వాటి శస్త్రచికిత్స అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాదంతో కూడుకున్న ప్రక్రియగా భావించబడుతుంది. ప్రత్యేకించి ఈ కేసులో 35 ఏళ్ల యువకుడికి తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, చూపు మందగించడం, వాంతులు వంటి లక్షణాలతో గుర్తించిన ఎడమ వైపు సెరిబెల్లార్ ఎక్స్ట్రా-ఆక్సియల్ స్పేస్ ఆక్యుపయింగ్ లెషన్ ను (౹ాఖా) సకాలంలో గుర్తించి, సమగ్ర న్యూరో ఇమేజింగ్ మరియు వైద్య మూల్యాంకనం అనంతరం శస్త్రచికిత్స చేయాలని వైద్య బృందం నిర్ణయించింది. ఆధునిక న్యూరోసర్జికల్ సాంకేతికతలు మరియు ఖచ్చితమైన మైక్రోసర్జికల్ విధానాలను అనుసరిస్తూ, లెఫ్ట్ సబ్-ఆక్సిపిటల్ క్రానియోటమీ ద్వారా ట్యూమర్‌ను పూర్తిగా తొలగించడం విజయవంతంగా సాధ్యమైంది.ఈ శస్త్రచికిత్సను అత్యంత జాగ్రత్తగా నిర్వహించి, మెదడులోని కీలక నర నిర్మాణాలను కాపాడుతూ ట్యూమర్‌ను పూర్తిగా తొలగించగలగడం యశోదా హాస్పిటల్స్ న్యూరోసర్జరీ బృందానికి ఉన్న అనుభవం మరియు నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. శస్త్రచికిత్స అనంతరం రోగిని న్యూరో ఐసీయూలో నిరంతర పర్యవేక్షణలో ఉంచి, ఎలాంటి న్యూరాలజికల్ లోపాలు లేకుండా వేగంగా కోలుకునేలా సమగ్ర చికిత్స అందించారు. ఈ విజయవంతమైన చికిత్స యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరోసర్జికల్ ఆపరేషన్ థియేటర్లు, అధునాతన న్యూరో ఇమేజింగ్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన న్యూరోసర్జన్లు, నిపుణులైన అనస్థీషియా వైద్యులు, మరియు ప్రత్యేక న్యూరో క్రిటికల్ కేర్ బృందాల సమన్వయానికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తోంది. క్లిష్టమైన పోస్టీరియర్ ఫోస్సా శస్త్రచికిత్సల అనంతరం కూడా రోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ శస్త్రచికిత్సానంతర సంరక్షణ అందించడం యశోదా హాస్పిటల్స్ ప్రత్యేకతగా కొనసాగుతోంది. యశోదా హాస్పిటల్స్‌లోని అన్ని శాఖల్లో అత్యాధునిక న్యూరోసర్జికల్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన న్యూరోసర్జన్లు, మరియు 24 గంటల న్యూరో ఐసీయూ సేవలు అందుబాటులో ఉన్నాయని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మెదడుకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న కేసులను కూడా సకాలంలో గుర్తించి, ఆధునిక శస్త్రచికిత్సా విధానాలతో విజయవంతంగా నిర్వహించే పూర్తి సామర్థ్యం యశోదా హాస్పిటల్స్‌కు ఉందని వారు స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378



## మాదారం సర్పంచ్ ఉమా నరేష్ లకు ఇమ్మడి ఘనంగా సన్మానం

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 21 : కారేపల్లి పొంగులేటి శ్రీనన్న ప్రధాన అనుచరులైన మదారం సర్పంచ్, రెండవ సారి సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా అజ్మీరా ఉమా నరేష్ దంపతులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు ఘనంగా సన్మానించినాడు . ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ అజ్మీరా ఉమానరేష్ గత పది సంవత్సరాల నుండి పొంగులేటి నాయకత్వం లో ప్రజల కష్ట సుఖాలు పాలు పంచుకుంటు ఎన్నో సేవ కార్యక్రమాలు చేసినాడు అని అన్నారు .మదారం గ్రామ అభివృద్ధి లో సర్పంచ్ ఉమా నరేష్ కు మంత్రి పొంగులేటి సహాయ సహకారాలు ఉంటాయని ఇమ్మడి అన్నారు.కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరావు.బెల్ కంపెనీ డి.జి.యం.గూగులోతు రవి నాయక్.గిరిజన సంఘం నాయకులు అజ్మీరా శివ నాయక్.కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను పాల్గొన్నారు

# సైన్స్ ఎక్స్ పోలో ప్రతిభ కనబరిచిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు



పెద్దపల్లి , ఫిబ్రవరి 21:(లోకల్ గైడ్)ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నో స్పార్క్ 2కే26, జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియంలో భాగంగా వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు తయారు చేసినటువంటి "స్మార్ట్ డస్ట్ బిన్ " అనే ప్రయోగానికి మూడవ బహుమతి రావడం జరిగింది. ఈ ప్రయోగంలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులను గీతాంజలి హైస్కూల్ కరెస్పాండెంట్ రేపాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ రేపాల రోహిత్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీల్లో బీసీలకు అవకాశం కల్పించాలి



-బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్

పెద్దపల్లి , ఫిబ్రవరి 21:(లోకల్ గైడ్)కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి తెలంగాణలో భర్తీ చేయనున్నా రాజ్యసభ సీట్లల్లో ఒకటి బీసీలకు ఇవ్వాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వెనుకబడిన వర్గాల వారికి సరైన న్యాయం చేయాలని, అధికారంలో ఉన్నా లేకున్నా అనునిత్యం కాంగ్రెస్ పార్టీకి నమ్మినబంటులాగా బీసీలకు చేదోడు వాదుడుగా ఉంటును బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, టీజీ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ కి కేటాయించాలని ఏఐసీసీ పెద్దలను కోరారు. తెలంగాణ నుంచి భర్తీ చేసే రెండు రాజ్యసభ సీట్లలను, తెలంగాణ వారికే కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానంకి విజ్ఞప్తి చేశారు.

## టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ

ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలి



పెద్దపల్లి, ఫిబ్రవరి-21:(లోకల్ గైడ్) పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని, ఆర్టిసి బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. జావా వెబ్ డెవలప్మెంట్, పైథాన్, సీ, సీ, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్ & బిల్లింగ్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ శిబిరంను సద్వినియోగం చేసుకోండి




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 21 : మిషన్ వాక్ ఫౌండేషన్, మిషన్ వాక్ న్యూరో రిహాబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉచితంగా ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ శిబిరం ను మండల ప్రజలతోపాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్చార్జి భూక్య శివ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి మండలం కొత్త తండాకు చెందిన స్థాపకులు , న్యూరో రిహాబిలిటేషన్ నిపుణులు డాక్టర్ బాధావత్ రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ రవి 15 సంవత్సరాల అనుభవం కలిగిన అనుభావం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, పూణే ,జైపూర్ ,ఢిల్లీ, గురుగ్రామ్, ముంబై వంటి నగరాల్లో ఫిజియోథెరపీ సెంటర్లను నడుపుతున్న అనుభవం ఉందని తెలిపారు.శారీరకంగా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటుచేసినట్లు,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు హైదరాబాద్ వెళ్లలేక ఫిజియోథెరపీ చేయించలేకపోతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొట్ట మొదటిసారిగా రోబోతో రోగులకు చికిత్స నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ విజయ్, ప్రముఖ వ్యాపరవేత పిల్లి వెంకటేశ్వర్లు, లంబాడాల ఐక్య వేదిక లైవ్ బానోత్ బాలునాయక్, గిరిజన నాయకులు అజ్మీరా వీరన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో ఘనంగా సేవాలాల్ 287వ ఉత్సవాలు



ఖమ్మం జిల్లా,కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 21 : బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు కారేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . శనివారం స్థానిక ఐకెపి కార్యాలయం పక్కన మండల తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో బోగ్ బండారో, సేవాలాల్ జయంతిని అంగరంగ వైభవంగా బంజారా ముద్దుబిడ్డలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ శ్రీజ, లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి తమ హక్కులను సాధించుకున్న గొప్ప నేత , సంఘసంస్కర్త సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.నిజాయితీ శ్రమ సేవా భవాని కలిగి జాతి ఐక్యతను ఉన్నత లక్ష్యాల వైపు యువత పయనించాలని అన్నారు. తదనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కారేపల్లి మండల సర్పంచ్ లను ఘనంగా సన్మానిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మండల సర్పంచులు బానోత్ హిరాలాల్, మేదరి టోనీ, మాజీ జెడ్పిటిసి బానోత్ దేవ్లా, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు పగడాల మంజుల,ఎం పీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ , సీఐ సాగర్, ఎస్సై బైరు గోపి వివిధ శాఖల అధికారులతో పాటు,అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు,పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు..



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (లోకల్ గైడ్ న్యూస్):పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్,బంజారా సోదర సోదరీమణులతో కలిసి నృత్యంచేసిన ఎమ్మెల్యే నాగరాజు,బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం సహకారం అందిస్తా అన్నారు. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్ చెరువుముందు తండా లో నిర్వహించిన సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తొలుత బంజార సోదరులు సంప్రదాయ తలపాగాలను ధరింపజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...అనంతరం సంత్ సేవా మహారాజ్ గుడి నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్ చెరువుముందు తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఉత్సవాల్లో ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ తన జీవితాంతం నిత్యం బంజారాల కోసమే పనిచేస్తూ వారి సంక్షేమానికి, హక్కుల సాధనకు కృషి చేశారని, లంబాడా సోదరులు భూమిని సేద్యం చేసుకుంటా భూమిపై ఆధారపడి బతుకుతారని, లంబాడ కులస్తుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, గతంలో ఇందిరాగాంధీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చాని గుర్తు చేశారు. గిరిజన సోదర, సోదరీమణుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని, వర్ధన్నపేట ఎమ్మెల్యే గా నా గెలుపులో లంబాడ సోదరులది కీలకపాత్ర అన్నారు, మొన్న జరిగిన వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లోను తండాల్లోని మూడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులని ప్రజలు గెలిపించారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ యొక్క జీవిత చరిత్ర, గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సేవాలాల్ మందిరం ఏర్పాటు కోసం భూమి, మందిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అభినందించారు. చదువు మన తలరాతను మారుస్తుందని, విద్యార్థులు చిన్ననాటి నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, లంబాడ సోదరులకు అనునిత్యం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, లంబాడ సోదరులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తామని చెప్పారు...ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవి మంగ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, సర్పంచులు తౌర్రి పద్మ, గాడుదల రవి స్థానిక నాయకులు గిరిజన సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాలిటి 20వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్ శాలువాతో ఘనంగా సన్మానించిన ఎన్ హెచ్ ఆర్ సీ ఆండ్ డబ్లూఈవో సభ్యులు



ఇల్లందు : లోకల్ గైడ్ :భద్రాద్రి కోత్తగూడెం జీల్లా ఇల్లందులో జరిగె 20 వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ అధ్యక్ష చైర్మన్ ఎండీ మొహినుద్ధీన్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి జాఫర్ గతంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ ఆండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజెషన్ లో బద్రాద్రి కోత్తగూడెం జీల్లా కార్యదర్శి గా పని చెసిపలు స్వచ్చంద కార్య క్రమాలు చేశాడని కాంగ్రెస్ పార్టి తరుపున ఇల్లందు మున్సిపాల్టి ఎన్నికల్లో 20వ వార్డు కౌన్సిలర్ గా పోటిచేసి గెలుపోందిన తరునంలో ఎన్ఎచ్చ్ఆర్సిఆండ్ డబ్ల్యూ ఈవో సంస్థ జాఫర్ చెసిన సేవలను కొనియాడుతు ప్రజలకు మరిన్ని సేవాలు చేయ్యాలని తెలుపుతు ఆయనను శాలువాతో ఘనంగ సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదెర్ల రాదాగోవిందు.రాష్ట్ర ఆర్గనైజీంగ్ సెక్రటరి పాతకట్ల రవి బద్రాద్రి కోత్తగూడెం జీల్లా ఇంచార్జ్ కోడిపాక భూపాల్ ఖమ్మం జీల్లా ఉపాధ్యక్షుడు మదగాని నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు. డి ఐ ఈ ఓ దస్రు నాయక్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (లోకల్ గైడ్)ఈనెల 25 నుండి మార్చి 13 వరకు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో ఫస్ట్ ఇయర్ జనరల్ 11807 విద్యార్థులు ఒకేషనల్ 2117 మంది విద్యార్థులు. సెకండ్ ఇయర్ జనరల్ 11733 మంది విద్యార్థులు ఒకేషనల్ 2248 మంది విద్యార్థులు, పరీక్షలకు హాజరు కాలినట్లు తెలిపారు పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు నిర్వహిస్తామని జిల్లాలో 48 సెంటర్లలో పరీక్షలు జరుగుతాయని పరీక్షలు జరిగే ప్రాంతాలలో 144 సెక్షన్ తో పాటు జిరాక్స్ సెంటర్లు మూసివేస్తామన్నారు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి ఇద్దరు ఫ్లైయింగ్ స్కాడు ముగ్గురు సిట్టింగ్స్ కార్డ్స్ తో పాటు సీసీ కెమెరాలు ప్రతి సెంటర్లో ఏర్పాటు చేశామన్నారు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు.

## స్టార్ ఎస్ ఎస్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సర్పంచ్ మేదరి టోనీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 21 : కారేపల్లి మండల కేంద్రానికి చెందిన ఉడతల సంపత్ సరిత దంపతుల నూతన వాటర్ ప్లాంట్ స్టార్ ఎస్ ఎస్ వాటర్ ప్లాంట్ నీ స్థానిక సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ( టోనీ )చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ నూతన బిజినెస్ ఘనంగా కొనసాగాలని మంచి లాభాలతో ముందుకు వెళ్ళాలి అని కారేపల్లి గ్రామ ప్రజలకు నాణ్యత మైన నీటిని సరఫరా చేయాలని కోరుకుంటూ ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, మాజీ వార్డు మెంబర్ గంగరబోయిన సత్యం, పాలిక వీరస్వామి, పేర్ని వెంకటేశ్వర్లు, రవి కిరాణా, స్థానికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిసిఐ పత్తి కొనుగోళ్లకు నెలాఖరి వరకు గడువు పొడిగింపు...

ఎంపీ గడ్డం వంశీకృష్ణ జోక్యంతో రైతులకు ఊరట....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గత కొన్ని రోజులుగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లు ఫిబ్రవరి 20న ముగుస్తాయని సమాచారం రావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా చెన్నూర్,కొటపల్లి ప్రాంతాల్లో పత్తి అమ్మకానికి సిద్ధంగా ఉన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించి సిసిఐ ఎండి తో శనివారం నేరుగా మాట్లాడారు.రైతుల ప్రస్తుత పరిస్థితిని వివరించి,ప్రొక్యూర్మెంట్ గడువును పొడిగించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన సిసిఐ అధికారులు మరో 7రోజులు పత్తి కొనుగోళ్లకు ఎక్స్‌టెన్షన్ ఇస్తామని తెలిపారు.ఈ విషయంపై అధికారిక ధృవీకరణ కూడా వెలువడ్డాయి.దీంతో రైతులకు అదనంగా మరొక వారం సమయం లభించింది.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,తమ సమస్యల పరిష్కారానికి ఎంపి ఎప్పటికప్పుడు కృషి చేస్తారని తెలియజేసారు.రైతులకు ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపి కార్యాలయ ప్రతినిధులు రైతులను కోరారు.

## ఉపాధి హామీ అవకతవకలపై ఏపీడి గుస్సా!

- నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు.
- పని ప్రదేశంలో కూలీలకు సరైన వసతులు కల్పించాలి.
- అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సరళదేవి.







లోకల్ గైడ్/ తాండూర్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు తావుండొద్దని, నిధులు పక్క దారి పడితే సంబంధిత వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సరళదేవి హెచ్చరించారు. శనివారం పెద్దేముల్, ఘాజీపూర్, బుద్ధారం, తట్టేపల్లి, జైరాం తండా, మంబాపూర్, తదితర గ్రామాలకు సంబంధించి16వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ క్రమంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనుల పూర్తి జాబితాను డిఆర్పిలు జిల్లా అధికారుల ముందు వినిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సరళ దేవి హాజరై మాట్లాడారు. పని ప్రదేశంలో కూలీలకు సరైన వసతులు కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పైన కూలీలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. కాగా కొలతల విషయమై పరిమితికి మించి ఇవ్వొద్దని టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ రాములు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి భార్గవి, ఎస్ఆర్పి రాజు, ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్, ఏపీవో నర్సింలు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, డిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి...

చైర్ పర్సన్ దావ స్వాతి...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని మంచి ర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి పేర్కొన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న బెల్లంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడలలో రాణించాలని అన్నారు.ప్రతి ఒక్కరు నిత్యం క్రీడా మైదానాలలో క్రీడల్లో తర్ఫీదు పొందుతూ ఉండాలని తద్వారా శరీర దారుణ్యం పెంపదడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యానారయణ,కౌన్సిలర్ లు నిజాం,డికొండ పద్మ,చింతల వసంత,గాలి సుమలత,బేతి శ్రావణ్,నిచకోళ్ళ వంశీ,ఇప్ప కుమారస్వామి,నాయకులు పోలు శ్రీనివాస్,పీక లక్ష్మణ్,పోచంపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ ఆహ్వానం రేపు ఏదులాపురం మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన పోకబత్తిని అనిత గారి పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవం



ఎదులాపురం :లోకల్ గైడ్ :ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజల ఆశీస్సులతో నూతనంగా ఎన్నికైన గౌరవ మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత గారు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

**ముఖ్య అతిథి :**

పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రివర్యులు

**కార్యక్రమ వివరాలు :**

తేదీ : 22 ఫిబ్రవరి, 2026 (ఆదివారం)సమయం: ఉదయం 09:00 గంటలకువేదిక : మున్సిపల్ కార్యాలయం, పెద్దతండా, ఏదులాపురం మున్సిపాలిటీమన ప్రియతమ నాయకులు, మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి గౌరవ వైస్ చైర్మన్ గారు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి, మన నూతన చైర్మన్ గారిని ఆశీర్వదించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.తుంబూరు దయాకర్ రెడ్డిమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి

# బాల్యవివాహాలు, లింగ నిర్ధారణ నేరపూరితం



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 21:కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ పరిపాలనా అధికారి వసంత బాబు అధ్యక్షతన స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ పరిపాలనా అధికారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై గ్రామస్థాయి ఆర్గనైజేషన్లు మరియు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు మరియు సూపర్వైజర్లు ద్వారా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్లు నిర్వహిస్తున్న డాక్టర్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపిఎన్డిటి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమ కన్వీనర్ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ హై స్కూల్స్ మరియు కేజీబీవీలు మరియు ప్రైవేటు మరియు గవర్నమెంట్ విద్యాసంస్థలలో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ పిసిపిఎన్డిటి సెక్స్ సెలక్షన్ నేరమని, ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేశారు. గర్భస్రావం కు అవసరమైన మాత్రలు వైద్యుడు సిఫార్సు లేకుండా మందుల షాపుల యజమానులు అమ్మడం నేరమన్నారు. దీనిపై డ్రగ్ ఇన్స్పెక్టర్ అన్ని మందుల దుకాణాలు పరిశీలించి వారికి వచ్చిన స్టాకు అమ్మిన గర్భ స్రావ మందుల వివరాలు సమర్పించాలని తెలిపారు . కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ ప్రసన్నభారతి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దున ఉన్న గ్రామాల్లో లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని ,స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసి భ్రూణ హత్యలు చేస్తున్నట్లు సమాచారం వస్తే సంబంధిత అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. డివిజనల్ పరిధిలోని తహసిల్దార్ లు, ఎంపీడీవోలు బాల్య వివాహాలు మరియు లింగనిర్ధారణ నేరం అనే అంశం మీద తమ సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో ఉన్న వివిధ అనుబంధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియజేశారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసన్న భారతి,ఆర్డీడీ డాక్టర్ లు డాక్టర్ అశోక్, డాక్టర్ శ్వేత , పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సీఐ హరినాథ్ , స్వచ్ఛంద సేవకులు లయన్ తిమ్మారెడ్డి టీచర్ , లయన్స్ క్లబ్ మెంబర్ మల్లికార్జున స్వామి, హెల్త్ అసిస్టెంట్ లు జాన్ సన్ , గంగరాజు డీఈవో తిప్పేస్వామి పాల్గొన్నారు.

# ఏపీ సమిట్‌లో కాంగ్రెస్ తీరు సిగ్గుచేటు బీజేపీ నాయకులు డా కాకాని తరుణ్



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ21 ఫిబ్రవరి 2026:ఢిల్లీలో ప్రతిపక్ష గోబెల్స్ ఏపీ సమిట్‌ను నిర్భందించేందుకు ప్రయత్నించగా రంగంలో దేశం తన సత్తా చాటుతుందని కాంగ్రెస్ పార్టీ దేశ గౌరవం కంటే అల్లర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని బీజేపీ నాయకులు డా కాకాని తరుణ్ ధ్వజమెత్తారు. భారత్ మండపం సమిట్ వేదిక వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు వీధుల్లో రభస చేయడం గాయమైన చర్య అని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ప్రపంచ వేదికపై భారత్ దేశ ప్రతిష్ఠను దిగజార్చడానికి చేసిన ఉద్యేశపూర్వక కుట్ర. దేశం గ్లోబల్ పవర్‌గా ఎదుగుతుంటే.. కాంగ్రెస్ ప్రవర్తన భారత్ వెనుకబడాలని కోరుకునే శక్తులకు వత్తాసు పలికేలా ఉంది. రాజకీయంగా ముఖ్యమా. దేశం ముఖ్యమా.’ ప్రశ్నించారు. ప్రపంచ వ్యాప్తంగా నిరసన తెలిపే హక్కు ఉంటుంది. కానీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. దేశానికి ఇలాంటి దిగజారుడు రాజకీయాలు వద్దు అని కాకాని తెలిపారు.

# ముగిసిన డ్రోన్ టెక్నాలజీ శిక్షణా శిబిరం





అల్లూరి జిల్లా చింతపల్లి ఫిబ్రవరి 21:-ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో డ్రోన్ టెక్నాలజీ పై నిర్వహించిన 6 రోజుల సర్టిఫికెట్ కోర్స్ ఈ రోజుతో పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్. విజయ భారతి తెలియజేసారు. ఈ సర్టిఫికెట్ కోర్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు వారి సౌజన్యంతో ఎరైస్ ఆగ్రో లిమెటెడ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 6 వ రోజు శిక్షణ పూర్తయిన తరువాత విద్యార్థినులకు పరీక్ష మరియు ప్రాక్టికల్ ఎగ్జామ్ నిర్వహించి, గ్రేడ్స్ ద్వారా ఫలితాలను ఇవ్వడం జరిగిందని తెలియచేసారు. ఈ కోర్స్ ద్వారా విర్యార్థిని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని, సాంకేతికత అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కోర్సులో శిక్షణ ఇచ్చిన ట్రైనర్స్ యం. శ్రీకాంత్, జి. వైష్ణవి, జి. జయరామ్, కే. దుర్గాప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.యం. శ్రీనివాసపాత్రుడు, పీఎం ఉష కో-ఆర్డినేటర్డా. వి. రమా, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం సమన్వయ కర్తలుగా కే. పూర్ణారావు మరియు టీ. ఉమా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. విజయ భారతి ప్రత్యక అభినందనలు తెలియజేస్తారు.

# బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న హెచ్ఎం ఉప్పే మహా లక్ష్మయ్య కు ఘనంగా సన్మానం.

## ఉప్పే మహా లక్ష్మయ్య ఉపాధ్యాయులకు ఆదర్శం.

## డిప్యూటీ ఎంపీడీవో తాతి విజయ కుమారి..




పోలవరం ఫిబ్రవరి 2f )హైదరాబాద్‌లో జరిగిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా పోలవరం మండలం కోండ్రకోట ఎంపీపీ పాఠశాలహెచ్ఎం ఉప్పే మహా లక్ష్మయ్య బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకోవడం అభినందనీయమని ,ఉప్పే మహా లక్ష్మయ్య బెస్ట్ సర్వీస్ అవార్డు తీసుకోవడం ఉపాధ్యాయులకే గర్వకారణమని పోలవరం డిప్యూటీ ఎంపీడీవో తాతి విజయ కుమారి అన్నారు. సిఆర్సీ కుంకాల కాంప్లెక్స్ తరపున బెస్ట్ సర్వీస్ అవార్డు గ్రహీత మహా లక్ష్మయ్య కు శనివారం ఘనంగా సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాడిప్యూటీ ఎంపీడీవో తాతి విజయ కుమారి పాల్గొని ఉప్పే మహా లక్ష్మయ్య కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తాతి విజయ కుమారి మాట్లాడుతూ విద్యా రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి విశేష కృషి చేసినందుకు ఈ అవార్డు దక్కిందన్నారు.విద్యా సేవలో అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఎప్పుడూ గురువుకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఉత్తమ సేవలు అందించిన గురువులకు విశేష పురస్కారాలు అవార్డులు అందుకుంటారని ఆమె అన్నారు. సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని అన్నారు.బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకుని ఉపాధ్యాయులకు ఉప్పే మహా లక్ష్మయ్య స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ సి ప్రధానోపాధ్యాయులు వీర్రాజు,స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు , విద్యార్థులు పాల్గొని మహా లక్ష్మయ్య ని అభినందించారు.

# కలియుగ దైవాన్ని అవమానించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలి హిందువుల మనోభావాలను కించపరచడం సహించము



విజయవాడ 21 ఫిబ్రవరి 2026:విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశానుసారం ఎన్డీఏ కూటమి శ్రేణులు సెంట్రల్ నియోజకవర్గంలోని విజయవాడ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ కింద ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు, నిన్న శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు ధరించి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను ప్రదర్శించిన ఘటనపై ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆలయంలో శుద్ధి




కార్యక్రమం చేపట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో:- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, రాష్ట్ర నాగవంశ సాధికార చైర్మన్ ఎరుబోతు రమణరావు పాల్గొని నిరసన తెలిపారు..ఈ సందర్భంగా నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ:- కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అసెంబ్లీ ఆవరణలో అవమానకరంగా ప్రదర్శించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీల చర్యలను ఎమ్మెల్యే శ్రీ బొండా ఉమామహేశ్వరరావు తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు, చెప్పులు, బూట్లతో స్వామివారి చిత్రాన్ని ప్రదర్శించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా పేర్కొంటూ, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం హిందూ సమాజాన్ని అవమానించడమేనని అన్నారు.ఈ ఘటనపై వైఎస్సార్సీపీ అధినేత వైయస్ . జగన్మోహన్ రెడ్డి తక్షణమే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, బాధ్యులైన ఎమ్మెల్సీలను పార్టీ నుంచి బహిష్కరించాలనీ లేకపోతే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు, ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శన చేస్తూ, కొబ్బరికాయలు కొట్టి ఆలయాన్ని శుద్ధి చేసి, పూజా కార్యక్రమం నిర్వహించి దైవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం వైఎస్సార్సీపీ నాయకత్వం యొక్క వైఖరిని బయటపెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఈ ఘటన యాదృచ్ఛికం కాదని, పూర్వ ప్రణాళికతో జరిగిన చర్యగా కనిపిస్తోందని, దీనిపై అసెంబ్లీ స్పీకర్ వెంటనే స్పందించి చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు, అవసరమైతే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ విజయవాడ సింగినగర్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్యానర్లు, ప్లకార్డులతో శాంతియుత నిరసన చేపట్టారు, అనంతరం ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించి, శ్రీవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు..ఈ కార్యక్రమంలో:- రాజా నా బంగారు నాయుడు, గార్లపాటి విజయ్ కుమార్, జలకం రాజా, దాసరి కనకారావు, జాన్ వలి, కబీర్, గరిమెళ్ళ చిన్న,దెందుకూరి మురళీ



కృష్ణంరాజు , బెజవాడ తిరుపతి, మహేష్, నాలం కోటేశ్వరరావు, చిలువేరి శ్రీను, భాను ప్రసాద్, నారాయణ, ఎస్.కె ఫర్వీన్, సొంటి ఈశ్వరి, లీలా, దివ్య, సత్య, గౌసియా, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పారిశుధ్యం పై చైర్మన్ దొన్నుదొర ఆరా

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా ఆసుపత్రి సందర్శన



అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం ఆసుపత్రిల్లో పారిశుధ్య నిర్వహణ ఏ మాదిరిగా ఉందన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు శనివారం టిడిపి పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ లిసియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పరిశీలన చేశారు. దీనిలో భాగంగా అరకులోయ ప్రభుత్వ ఆసుపత్రి ని చైర్మన్ దొన్నుదొర రోగుల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంటుంది? వైద్యులు తీరుపైనా,పారిశుధ్య కార్మికుల పనితీరుపైనా రోగులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఇది మాత్రమే కాకుండా మందులు సరఫరా పైన వైద్యులు అందిస్తున్న సేవలు పైన ఆరా తీస్తూ ఆసుపత్రి మొత్తం కలియతిరిగి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అనంతరం చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ అరకు ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ సంతృప్తికరంగా ఉందని వెల్లడించారు. వైద్య నిమిత్తం ఆస్పత్రిలో ఉండే రోగుల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే వారి ఆరోగ్యంగా ఉండి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది పారిశుధ్య సిబ్బంది చాలా చక్కగా తమ పరిసరాలను కాపాడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, ఏ ఎం సి చైర్మన్ బోరి బోరి బోరి లక్ష్మి, సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఎంపీటీసీ ఎల్ బి భీమరాజు, మాజీ అధ్యక్షురాలు వంతల ద్రౌపతి, టిడిపి సీనియర్ నాయకురాలు నూకరత్నం ఋషి సుస్మిత, అరకు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బురిడీ కొమ్ములు నాయుడు, మాజీ ఎంపిటిసి కిలో కుమార్, ఏఎంసి డైరెక్టర్ సోనాయి గంగ క్లస్టర్ ఇంచార్జి కొర్ర శేఖర్, క్లస్టర్ ఇన్చార్జి కిలో మోహన్ దాస్, బూత్ ఇన్చార్జి పాడి మినొతి, మాజీ సూపర్ ఎంపిటిసి వంతల వెంకటరావు, బస్కి టిడిపి సీనియర్ నాయకుడు సమర్ది లైచోన్, పెద్దలబడు పంచాయితీ అధ్యక్షుడు బోయి దామోదర్, మండల కార్యనిర్వాక కార్యదర్శి మరియు వార్డ్ నెంబర్ కిల్లో నాగరాజు, చిన్న లబుడు అధ్యక్షుడు పాంగి భగత్, సీనియర్ నాయకుడు అడ్డకట్ల సుబ్బారావు, బస్కి పంచాయితీ పీసా అధ్యక్షుడు పాంగి రవి, సాగర పంచాయతీ అధ్యక్షుడు కొర్ర బాబురావు, కొర్ర బాబురావు, టిడిపి నాయకుడు సాగర రామారావు, గొల్లూరి దయానిది, కిల్లో నాగేంద్రబాబు క్లస్టర్ ఇంచార్జి కొర్ర నాగరాజు, కూటమి నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ లోగోను ఆవిష్కరించిన ఎస్పీ బిందు మాధవ్



కాకినాడ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ పిఠాపురం రిజిస్టర్ నెంబర్ 22 బై 2026 అధ్యక్షులుగా బాలెం నూకరాజును భారత రాజ్యాంగం అనుసరించి ఓటు హక్కు ద్వారా ఎన్నుకొనుట జరిగింది.ఎన్నుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం అసోసియేషన్ లోగోని కాకినాడ జిల్లా ఎస్పీ వారిచే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు అధ్యక్షుడు బాలెం నూకరాజుకు అభినందనలు తెలియజేశారు.లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దాకే సింహాచలం,వైస్ ప్రెసిడెంట్ కసిరెడ్డి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ రాయుడు శ్రీనివాస్, సెక్రెటరీ దడాల సత్తిబాబు, జాయింట్ సెక్రెటరీ కేదార్ శెట్టి ఫణి. ట్రెజరర్ యం. విద్యా సాగర్. సభ్యులు దొరబాబు,ప్రకాష్. రమేష్.కండెల్లి శ్రీనివాస్, లోవరాజు,పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్ణాంధ్ర స్వచంద్ర పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి ఎంపీడీవో రామారావు

అమరాపురం ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా



మాతృభాష దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యదర్శి యోగానంద నేతృత్వంలో స్వర్ణాంధ్ర స్వచ్యాంధ్రను ఏర్పాటు చేశారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు స్థానిక అంగన్వాడీ అంగన్వాడి వర్కర్లు హాజరయ్యారు. దీనికి స్థానిక ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో రామారావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తర్వాత పాత పంచాయతీ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పాఠశాల ముందర



విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. తదినంతరం ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ద్వారా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, ఉపాధ్యాయులు, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొడి చెత్త సేకరణ రథాన్ని సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో



నార్పల: పొడి చెత్త సేకరణ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మమతా దేవి తెలిపారు. నార్పల మండలంలోని గుడి చెత్త సేకరణకు ప్రచారం రథాన్ని ఎంపీపీ బూస గాని నాగేశ్వరరావు ఎంపీడీవో మమతా దేవి శనివారం ప్రారంభించారు. పొడి చెత్త నిర్ణయించిన ధరతో ప్రజల నుండి కొనుగోలు చేస్తారని తెలిపారు. నిర్ణయించిన తేదీల్లో ఆయా గ్రామాలలో ప్రచార వాహనం తిరుగుతుందన్నారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పంచాయతీ ఆదాయ వనరులపై శిక్షణ




నార్పల నార్పల మండల పరిషత్ కార్యాలయంలో శనివారము పంచాయితీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మమతా దేవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులను ఏవి విధంగా సమకూర్ కి పోవాలని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి ఆదాయ మార్గాలను అన్వేషించాలని అధికారులు సూచించారు.

# చైన్ స్నాచింగ్ పై అవగాహన



నార్పల మండలం బి పప్పూరు లో చైన్ స్నాచింగ్ సంఘటనలను నివారించేందుకు ఎస్సై సాగర్ అవగాహన కల్పించారు. గ్రామస్తులకు మహిళలు వృద్ధులకు జాగ్రత్తలు గురించి వివరించారు. ఒంటరిగా ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలని జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన మర్రి రాజశేఖర్.



చిలకలూరిపేట)స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ పర్యటన కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హెలిపాడ్ నందు కలిసిన జిల్లా ఇన్చార్జి గొట్టిపాటి రవికుమార్, శాసనసభ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జి ఎస్ ఆర్ ఆంజనేయులు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ సాదర స్వాగతం పలికారు. సదరు ఎమ్మెల్యేలకు, మంత్రులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.హెలిపాడ్ వద్ద నుండి ప్రజా వేదిక సభాస్థలి వరకు ముఖ్యమంత్రి కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ , జి ఎస్ ఆర్ ఆంజనేయులు తో పాటు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా పిలిపించుకొని ఆ వాహనములో ఎక్కించుకొని కొద్దిసేపు ప్రస్తుత రాజకీయాలపై ముచ్చటించుకుంటూ సభా వేదిక వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా మంచి ఆలోచనలు ,ఆరోగ్య వంతమైన శరీరం, స్వచ్ఛ మైన వాతావరణం ఇంటిదగ్గర పనిచేసేచోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర గా ,స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చి దిద్దుకుందాం..అని ప్రతి ఒక్కరూ ప్రతిన పునాలని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీ పునర్నిర్మాణం మొదలు పెట్టాం.

### గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేశారు. పరిశ్రమల్ని తరిమేశారు



వినుకొండ: ఫిబ్రవరి-21 గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేశారు. పరిశ్రమల్ని తరిమేశారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీ పునర్నిర్మాణం మొదలు పెట్టాం. 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. టీచర్లు, పోలీసు కానిస్టేబుళ్ల ఉద్యోగాలు ఇచ్చాం రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండేలా వేగంగా పనులు చేశాం. కొత్త రోడ్లను కూడా నిర్మిస్తున్నాంశ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిష్టను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు తిట్టే పార్టీ రాష్ట్రంలో ఉంది.ఆంబోతుల తరహాలో తయారై రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. గంజాయి రవాణా చేశారు మదనపల్లెలో గంజాయి సేవించి మానవ మృగంగా ప్రవర్తించాడు. ఆడబిడ్డల జోలికి వస్తే అది వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించాను చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది. ఆ భయంతో ఆ మృగాడు ప్రాణాలు తీసుకున్నాడు గత పాలకులు శ్రీవారి ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయించారు ఆ పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాంటి ప్రసాదాన్ని అపవిత్రం చేశారువారు సరఫరా చేసిన కల్తీ నెయ్యిని పరీక్ష చేయించాం. జంతువుల కొవ్వు ఉందని ల్యాబ్ నివేదిక వచ్చింది దీనిపై ఏర్పాటైన సిట్ విచారణ చేసి అది అసలు నెయ్యే కాదని చెప్పింది వాళ్లు చేసిన తప్పును ఇతరుల పై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.వివేకా హత్య ఘటనలో నాటకాల రాయుడు రోజుకు ఓ వేషం వేశాడు చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేంతగా నాటకాలు వేశారు.

లడ్డూ ప్రసాదం అపవిత్రం చేశారని చెబితే అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్‌పై ఆరోపణలు చేస్తున్నారు రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నా ఒక్కడిదే కాదు ప్రజలందరిదీ కూడాచెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లోనూ రావాలి. అప్పుడే రాజకీయ ప్రక్షాళన జరుగుతుంది ఎన్నికల ముందు ఉన్నపళంగా నన్ను అరెస్టు చేస్తున్నామని చెప్పి జైల్లో వేశారు కేవలం ప్రజల కోసమే, రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నాను. జైల్లో నుంచి తిరిగి రారని చాలా మంది నాకు చెప్పారు. నేను ఏనాడు భయపడలేదు. సాక్షాత్తూ శ్రీవేంకటేశ్వర స్వామి ఫోటోను కూడా శాసన మండలిలోకి తీసుకువెళ్లి రాజకీయం చేశారు చెప్పులు వేసుకుని, వేంకటేశ్వరస్వామి ఫోటోను విసిరివేస్తారా.? ఎందుకు వాళ్లకింత అహంకారం? రాష్ట్రంలో కొదరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారు పరామర్శలని చెప్పి వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారు బూతులు తిట్టిన వాళ్లను, రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు..వాళ్ల కారు కింద పడిన వారిని మాత్రం పరామర్శించరు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి దానిని అపవిత్రం చేసిన వ్యక్తులు తిరిగి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారు దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చింది. దీనిని అడ్డుకుని తీరతాంఎన్.చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి

## పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు



వినుకొండ:పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛరథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వం నమోదు వేగవంతం చేయాలి - డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు



కాకినాడ జిల్లా పిఠాపురంఇంటింటికి వెళ్లి జనసేన సభ్యత్వాలు నమోదు చేయించాలి అని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు శనివారం పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభమైన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలి అని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు తెలిపారు.పిఠాపురం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెన్న జగదీష్ అధ్యక్షతన క్రియాశీలక జనసేన సాధక్ సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించారు. సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ప్రతి జనసేన సాధక సభ్యులు క్రియాశీలక సభ్యత్వాలను వేగవంతం చేసి జనసేన పార్టీ పురోగతికి పాటుపడాలని తెలియజేశారు సభ్యత్వం చేసే ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు సభ్యత్వం విశిష్టత తెలియజేసి సభ్యత్వాలు చేయించాలని చెప్పారు.ఈ సమావేశంలో పైమన్ కమిటీ సభ్యులు పెండెం దొరబాబు, ఓదురి కిషోర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, పిఠాపురం మండల ఇంచార్జ్ నిమ్మన దుర్గాప్రసాద్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ జనసేన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి

# హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ



పెనుకొండ ఫిబ్రవరి 21:శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నిరవధిక సమ్మె నిర్వహించారు. గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీ నుంచి దశలవారీగా చేపట్టిన ఈ సమ్మెకు జిల్లావ్యాప్తంగా ఉద్యోగులు ఐక్యంగా నిలుస్తున్నారు. పెనుకొండ వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి జేఏసీ ఆహ్వానం మేరకు బహుజన చైతన్య వేదిక నాయకుడు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు, విత్తనాలు, ఎరువులు, పంటల సబ్సిడీలు తదితర సేవలను క్షేత్రస్థాయిలో అందించడంలో సహకార సంఘాల పాత్ర కీలకమని ఆయన అన్నారు. రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు బహుజన చైతన్య వేదిక అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సహకార సంఘాల వ్యవస్థను బలోపేతం చేసిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు.ఈ నిరసన కార్యక్రమంలో



సహకార సంఘం గౌరవాధ్యక్షులు జి.ఎల్. నరసింహులు, జిల్లా అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె. హరికృష్ణ, బహుజన చైతన్య వేదిక గౌరవ సలహాదారులు నరసింలు, రాయలసీమ కోఆర్డినేటర్ చల్లపల్లి ఈశ్వర్, కోశాధికారి రాంపురం రామాంజనేయులు, రాష్ట్ర మైనార్టీ వింగ్ నాయకుడు పెనుకొండ ఆంథ్రూస్, పెనుకొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు (రిటైర్డ్ వీఆర్ఓ) గోవిందప్ప, సహకార సంఘం ఉపాధ్యక్షులు వి. హనుమంత్ రెడ్డి, జిల్లా కన్వీనర్ బి. ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆదాయం పెంచుతాం...ఆనందాన్ని పంచుతాం సంక్షేమం అమలులో ఏపీకి దరిదాపుల్లో ఏ రాష్ట్రమూ రాదు

### మార్చి నెలాఖరుకు అన్ని పంచాయతీల్లో 100 శాతం చెత్త సేకరణ

### ఢిల్లీ ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తన దారుణం

### చెత్త విషయంలో జపాన్ తరహాలో అలవాట్లు మార్చుకోవాలి

### వినుకొండ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



వినుకొండ,: పేద ప్రజల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతామని... ప్రతి ఒక్కరికి ఆనందం పంచేలా కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలకు ఆదాయం పెంచే మార్గాన్ని నేర్పించి వారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషన్ వేరు

వినుకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషనే వేరుగా ఉంటుంది. ఇటీవల కోటప్పకొండలో శివరాత్రి ఉత్సాహంగా జరిగింది. భక్తులతో దద్దరిల్లింది. కోటప్పకొండ తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి ప్రభలు అంటే కోటప్పకొండ ప్రభలే గుర్తుకు వస్తాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా బాగా జరుగుతున్నాయి. నేను గతంలో ముఖ్యమంత్రిగా పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరు, ఆకస్మిక తనిఖీలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాను. స్వచ్ఛాంధ్ర అంటే రోడ్లు ఊడ్చే కార్యక్రమం కాదు. స్వచ్ఛత మన జీవన విధానంలో భాగం కావాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### పరిసరాల శుభ్రత.. మన బాధ్యత

'రాష్ట్రంలోని ప్రతి మండలానికో స్వచ్ఛ రథం ఏర్పాటు చేస్తున్నాం. వారానికోసారి రథాలు గ్రామానికి వస్తాయి. ఇళ్లలో పనికి రాని వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసర వస్తువులు ఇస్తారు. అన్నింటికంటే మనకు ముఖ్యమైనది ఆరోగ్యం. ఆరోగ్యం బాగుండాలంటే మంచి పరిసరాలు, శుభ్రమైన కార్యాలయాలు, గ్రామాలు ఉండాలి. నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రంలో 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. వర్షాలకు ఆ చెత్త భూమిలో ఇంకి తద్వారా భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి వచ్చింది. నూటికి 97 శాతం మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నారు. వచ్చే నెల కల్లా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 100 శాతం ఇంటింటికీ చెత్త సేకరిస్తాం. రాష్ట్రంలో 4,14,004 కుటుంబాలు హోం కంపోస్టింగ్ చేస్తున్నారు. 4,19,288 టెర్రస్ గార్డెన్లు ఉన్నాయి. రాజమండ్రి, కర్నూలు, కడప, నెల్లూరులో రూ.1,254 కోట్లతో పీపీపీ విధానంలో 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల'ను మార్చి 15కల్లా వినియోగంలోకి తీసుకువస్తాం'అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

'రాష్ట్రంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధించాం. ప్లాస్టిక్ వల్ల ప్రజలు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసి చెత్త నుంచి సంపద సృష్టించటం, విద్యుత్ ఉత్పత్తి లాంటివి చేస్తున్నాం. చెత్త సేకరణ కోసం ట్రై సైకిళ్లు, ఈ-ఆటోలు, వివిధ యంత్రాలను వినియోగిస్తున్నాం. విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రి సహా మరో 5 ప్లాంట్లు త్వరలోనే ఏర్పాటు చేసి చెత్త నుంచి విద్యుత్ తయారు చేసేందుకు చర్యలు చేపడతాం. చెత్త, వ్యర్థాల నిర్వహణలో మన ఆలోచనా తీరు మారాలి. మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి సంక్రమిత వ్యాధులు తడి వ్యర్థాల కారణంగానే వస్తున్నాయి. జపాన్ లో రోడ్లపై చిన్న కాగితం ముక్క కూడా కనిపించదు. అక్కడి పౌరుల తరహాలో మనమూ కొన్ని అలవాట్లను మార్చుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

### రాష్ట్రంలో పెను మార్పులు రాబోతున్నాయి

'రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో పెను మార్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తున్నాం. నేను స్వయంగా కార్యక్రమంలో పాల్గొంటున్నాను. ఇంత పెద్ద సంక్షేమ కార్యక్రమం అమలు చేయడంలో దేశంలోని మరే రాష్ట్రంలోనూ మన దరిదాపుల్లో లేదు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టు ద్వారా పేదలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందిస్తాం. అన్ని నియోజకవర్గాల్లోనూ అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. గిట్టుబాటు ధర వచ్చే పంటలనే రైతులు వేయాలని కోరుతున్నాను. వారసత్వంగా వచ్చే పంటలనే పండిస్తే ఆదాయం తక్కువ వచ్చి ఇబ్బందులు వస్తాయి. రైతుకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. ఏఐ ద్వారా వ్యవసాయ నిపుణుణ్ని అందుబాటులోకి తెచ్చి రైతుకు శిక్షణ అందిస్తాం. ఇటీవల బిల్ గేట్స్ రాష్ట్రంలో పర్యటించినప్పుడు మనవాళ్ల టెక్నాలజీ వినియోగాన్ని మెచ్చుకున్నారు. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలో మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేస్తున్నాం. అందులో భాగంగా వినుకొండను కూడా అభివృద్ధి చేస్తాం. 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. మొదట్నుంచీ డ్వాక్రా మహిళలు నాకు అండగా ఉన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారుచేసే బాధ్యత తీసుకున్నాం. సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల జీవితాల్లో వెలుగులు తెస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### పీ4తో పేదలకు ఆర్థిక చేయూత

'సమాజంలో అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే పీ4 కింద లక్షమంది మార్గదర్శులు... 10 లక్షల మంది పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. అట్టడుగున ఉండే 20 శాతం బంగారు కుటుంబాలు, పైన ఉండే 10 శాతం మార్గదర్శులు కలిసి పనిచేస్తే రేపటి రోజున ఈ బంగారు కుటుంబాలే మార్గదర్శులు అవుతారు. పీ4 ద్వారా 100 కుటుంబాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుని అభినందిస్తున్నాను. ఈ పథకం ద్వారా మరింతమంది పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు మరికొందరు ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు కోరారు.

### ఢిల్లీలో ఏఐ సదస్సు సమయంలో కాంగ్రెస్ ప్రవర్తన దారుణం

'ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సదస్సుకు నేను హాజరయ్యాను. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. సుమారు 60 దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం సహా వివిధ రంగాల్లో ఏఐ ఏం చేస్తుందో తెలిపారు. ఢిల్లీలో ఇంతమంచి సదస్సు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ వాళ్లు దారుణంగా ప్రవర్తించారు. ఓవైపు ప్రపంచమంతా టెక్నాలజీలో ముందుకుపోతుంటే.. యువత ప్రయోజనాలు కాపాడాల్సిన పార్టీలు అర్ధనగ్న ప్రదర్శన చేయడం నన్ను బాధించింది. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ తరహా శైలి దేశానికి నష్టం చేస్తుంది. మన రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఏం జరిగిందో చూశాం. ఏపీ అంటే అందరూ ఛీ కొట్టారు. పారిశ్రామికవేత్తలు పారిపోయారు. ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. అరాచక పాలనకు వ్యతిరేకంగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఎన్నికలకు వెళ్తే ప్రజలు గొప్ప విజయం అందించారు. కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా వెంటనే ప్రజల కోసం అమలు చేయడం నాకు అలవాటు. 1995లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి హైటెక్ సిటీ కట్టాను. 25 ఏళ్లలో దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. అందుకు మన దూరదృష్టే కారణం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. అమరావతిని క్వాంటమ్ వ్యాలీకి చిరునామా చేస్తాం. విశాఖలో భాగస్వామ్య సదస్సు ద్వారా రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. మెగా డీఎస్సీ ద్వారా 15,600 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ కూటమిదే. రోడ్ల మరమ్మతులు చేపడుతున్నాం. కరెంటు చార్జీలు పెంచబోం. వినుకొండ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని 1000 పడకల ఆస్పత్రిగా మార్చుతాం. ట్రామా కేర్ సెంటర్, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. వినుకొండలో అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం. బస్టాండ్ ను ఆధునీకరిస్తాం.' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### స్టాళ్ల సందర్శన... ఉత్పత్తుల పరిశీలన

వ్యర్థాల సేకరణ కోసం వినియోగించే స్వచ్ఛ రథాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ప్రజా వేదిక వద్ద వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ సన్మానించారు. దాచేపల్లికి చెందిన స్వచ్ఛ రథం డ్రైవర్ దుర్గారావు, హోం కంపోస్టింగ్ విభాగంలో లక్ష్మీ గోవిందమ్మను ముఖ్యమంత్రి సత్కరించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# నాటకాల రాయుళ్లది రోజుకో రాజకీయం

### అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా అది బూతుల పార్టీనే

### కల్తీ నెయ్యి నిందితులను నడి రోడ్డుపై నిలబెడతాం

### కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ పై నిందలు

### రాష్ట్రాన్ని కాపాడుకోడానికి ప్రజలూ కలిసి రావాలి.

### వినుకొండ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు



















వినుకొండ, ఫిబ్రవరి- 21 తిరుమల లడ్డూ ప్రసాదంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారంపై సీఎం చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ సంస్థపై వైసీపీ నిందలు వేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో నిందితుల్ని నడి రోడ్డుపై నిలబెడతామని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. 2024లో అధికారంలోకి వచ్చాక ప్రక్షాళన ప్రారంభించామని అన్నారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు పంపిస్తే కల్తీ జరిగినట్లు నివేదిక అందించిందని.. అది అసలు నెయ్యి కాదని తేలిందని స్పష్టం చేశారు. రసాయనాలతో నెయ్యి తయారు చేసి ప్రసాదంలో వినియోగించినట్టు ప్రత్యేక దర్యాప్తు బృందం సెట్ కొనుగోలు చేసిన నెయ్యిని పరీక్షిస్తే జంతువుల కొవ్వు కలిసినట్టు ల్యాబ్ నివేదిక వచ్చిందన్నారు. దీనిపై సెట్ ఏర్పాటు చేస్తే సరఫరా చేసింది నెయ్యే కాదని తేలిందన్నారు. ఆ తప్పును బయటపెడుతుంటే దానిని ఇతరులపై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. వివేకా హత్య ఘటనలో నాటకాల రాయుడు రోజుకో వేషం వేశాడని ఆక్షేపించారు. చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేలా నాటకాలు రక్తి కట్టించారన్నారు.

### తప్పించుకోవడానికి హెరిటేజ్‌పై నిందలు

గత పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని, అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్ పై నిందారోపణలు తన నివేదికలో కూడా పేర్కొందని స్పష్టం చేశారు. వినుకొండలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రజా వేదిక బహిరంగ సభలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. గత పాలకులు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అత్యంత నాసిరకంగా తయారు చేయించారని..2024 కంటే ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన వారంతా ఈ అంశాన్ని గుర్తించారని అన్నారు. శ్రీవారి ప్రసాద పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని అలాంటి ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని వ్యాఖ్యానించారు. వారు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. కల్తీ నెయ్యితో ప్రసాదాన్ని కల్తీ చేసిన వ్యక్తులు ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చిందని.. నిందితుల్ని చట్టం ముందు నిలబెడతామని సీఎం స్పష్టం చేశారు. మసీదు, చర్చి, దేవాలయం ఏదైనా వాటి పవిత్రత కాపాడాలని...ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన చేపట్టామని అన్నారు. శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి ఫోటోలను చెప్పులతో తీసుకెళ్లారని..సభలో రాజకీయం చేసి అనంతరం వేంకటేశ్వరస్వామి ఫొటోలను అక్కడే పడేశారని వ్యాఖ్యానించారు. వారికెందుకు ఇంత అహంకారం అని సీఎం ప్రశ్నించారు.

గత పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసి పరిశ్రమల్ని తరిమేశారని .. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆక్షేపించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమైందని అన్నారు.

### నిద్ర లేస్తే వారివి చెత్త రాజకీయాలే

రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం ఆరోపించారు. పరామర్శలకు అని వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారని అన్నారు. బూతులు తిట్టిన వాళ్లను.. రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు కారు కింద పడిన వారిని మాత్రం పరామర్శించరని సీఎం విమర్శించారు. వైసీపీ నేతల బూతు వ్యాఖ్యలపైనా సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. గతంలో అసెంబ్లీలో తన సతీమణిపై దుర్భాషలాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని...అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా ఆ పార్టీ బూతులు మాట్లాడటం మానలేదని అన్నారు. వారితో తిట్టించు కోవడానికే రాజకీయం చేస్తున్నామా? అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆబోతుల మాదిరిగా తయారై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని.. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలూ కలిసి రావాలని సీఎం వ్యాఖ్యానించారు. చెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లో వచ్చినప్పుడే రాజకీయాల ప్రక్షాళన జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఉన్నపళంగా అరెస్టు చేస్తున్నట్టు చెప్పి తనను జైల్లో వేశారని అక్కడి నుంచి బయటకు రారని తనకు చాలా మంది చెప్పారని అన్నారు. అయినా కేవలం ప్రజల కోసం రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నానని సీఎం వ్యాఖ్యానించారు. గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయి మయం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మత్తు సేవించి ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందనే భయంతో మదనపల్లి అత్యాచార కేసులో మృగాడు ప్రాణాలు తీసుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకే తన తొలి ప్రాధాన్యమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు.

### నాపై రేపిస్టులు, కల్తీకల్లు వ్యాపారులు కూడా
# దాడి చేస్తారా? చీర్ల చందర్



వనపర్తి టౌన్, ఫిబ్రవరి 21 (లోకల్ గైడ్):వనపర్తి పట్టణ కాంగ్రెస్‌లో విభేదాలు బహిర్గతమయ్యాయి. శనివారం తన 3వ వార్డులో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్ పలువురు పార్టీ నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు.తనపై అనవసర ఆరోపణలు చేస్తున్న వారిపై తీవ్రంగా స్పందించిన ఆయన,నాపై రేపిస్టులు, కల్తీకల్లుఅమ్ముకునే వాళ్లు కూడా దాడి చేస్తారా? అంటూ ప్రశ్నించారు. పార్టీపేరును అడ్డంగా పెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తున్న వారిని ప్రజలు గుర్తించాలని అన్నారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. అలాగే బి.కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్ తదితరులపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో పార్టీకి పూర్తి మద్దతు ఇవ్వలేదని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.తనపై వ్యక్తిగత దాడులు కొనసాగితే మౌనంగా ఉండబోమని, అవసరమైతే పాత విషయాలన్నీ బహిర్గతం చేస్తానని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుట్రలు జరుగుతున్నాయని, పార్టీ లోపలే తనను రాజకీయంగా దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ పరిణామాలు వనపర్తి కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. నాయకుల మధ్య పెరుగుతున్న విభేదాలు భవిష్యత్తులో పార్టీపై ఎలా ప్రభావం చూపుతాయో వేచి చూడాల్సి ఉంది.

## దినసరి కూలీలపై కనికరంలేనిఆర్టీసీ డ్రైవర్ బస్సు కోసం పరుగులు తీసిన దినసరి కూలీలు.

### ఆర్టీసీ డ్రైవర్ నిర్వాకంపై శాపనార్థాలు పెట్టిన మహిళలు



లోకల్ గైడ్ కొత్తూరు.:రెక్కాడితే గాని డొక్కాడ లేని కర్షకులు.. దినసరి కూలీలు. పొద్దస్తమానం రెక్కలు ముక్కలు చేసుకొని బ్రతికే కూలీలు వారు. అలసి పోయి ఇంటికి వెళ్లడం కోసం బస్సు కోసం వేచి చూస్తే ఆపకుండా పోయారు. ఈ ఘటన నందిగామ మండలం తాటిగడ్డ తండ వద్ద శనివారం సాయంత్రం 6 గంటల పైచిలుకు సమయంలో చోటుచేసుకుంది. దినసరి కూలీలు తమ పనిని ముగించుకొని ఉచిత బస్ కోసం వేచి చూశారు. ఎంతోసేపటికి ఆపినట్లే ఆపి బస్సు వెళ్లిపోవడంతో ఆ శ్రామికులు పడ్డ బాధలు అంతా ఇంతా కావు. విని మీద మన్ను బోయ్యా.బస్సు ఆపలేదని షాపనార్థాలు పెట్టారు. ఉచితబస్ అని చెప్పి ఆర్టీసీ మా ఉసురు పోసుకుంటున్నారని దుమ్మెత్తి పోయడం ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

## వంగవీడు,గ్రామంలో నవ శకం, ఆధ్వర్యంలో వైద్య శిబిరం.



మధిర/ వంగవీడు:లోకల్ గైడ్ : మధిర మండలం వంగవీడు గ్రామంలో నవ శకం, ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మరియు ప్రశ్నించే గొంతుక న్యూస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సిద్ధిపోగు ప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వంశీ ఆర్ట్ కేర్ సెంటర్ విజయవాడ వారి సారధ్యంలో గుండెకు సంబంధించిన 2డి ఇకో పరీక్షలు టెక్నీషియన్ సత్య వర్ధన్ నిర్వహించారు. అలాగే రావెళ్ల కంటి ఆస్పటల్ విజయవాడ వారి సారధ్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అతి తక్కువ ధరలకు కళ్ళద్దాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఐలూరి జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, జంబూ ప్రశ్నించే గొంతుక న్యూస్ ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు, పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సెపక్ తక్రా క్రీడలో రన్నర్ అప్ గా నిలిచి కాళేశ్వరం జోన్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ క్రీడాకారులు రజత పథకాలు సాధించారు.హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి క్రీడా మైదానంలో జరుగుతున్న 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో సెపక్ తక్రా క్రీడా విభాగంలో కాళేశ్వరం జోన్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ జట్టు రన్నర్అప్‌గా నిలిచి రజత పతకాలను సాధించింది.ఆసిఫాబాద్ జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్స్ కు చెందిన పోలీస్ సిబ్బంది పొట్ట గోపి(కెప్టెన్),కిరణ్ కుమార్,రాజేష్ లు రజత పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.కెప్టెన్ గా వ్యవహరించిన గోపి ఈనెల 23నుండి 27వరకు కేరళలో నిర్వహించనున్న 74వ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ విజేతలను ప్రత్యేకంగా అభినందించి క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం ప్రశంసనీయమని అన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత విజయాలు సాధించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు.పోలీస్ సిబ్బంది క్రీడా ప్రతిభా పాటవాలను ప్రోత్సహించడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందని ఎస్పీ తెలిపారు.

## కొత్తూరు మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్లు.

### అందజేసిన కొత్తూరు మండల ఎంపీడీవో.




లోకల్ గైడ్ కొత్తూరు.:కొత్తూరు మండలంలోని మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ వార్డు సభ్యులకు 17 నుండి 21 తేదీ వరకుశిక్షణ కార్యక్రమం నిర్వహించి వారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనురాధ ఆధ్వర్యంలోసర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు సిఐ నర్సయ్య, వివిధ గ్రామాల యొక్కవార్డు సభ్యులు పాల్గొన్నారు

# ముల్కనూరులో లో ఉచిత మెగా వైద్య శిబిరం

### వైద్య శిబిరాన్ని సందర్శించి న హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి21(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్క నూర్ లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు.హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల ప్రజల కోసం స్థానిక మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు.మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు,ప్రాథమిక పరీక్షల కౌంటర్లను ,కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను , ఈసీజీ, ఎక్సరే పరీక్షలు నిర్వహిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే హాజరైన సర్పంచులను వారి వారి గ్రామాల నుండి ఎంతమంది ఏ సమస్యలతో రావడం జరిగిందో అడిగి తెలుసుకున్నారు.జనగామ వైద్య కళాశాల, జిల్లా ఆసుపత్రి జనగామకు చెందిన (8 )విభాగాల నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ముల్కనూర్ ,వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని డాక్టర్లు ఏఎన్ఎంలు, ఆశా లు,మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ కార్యదర్శులు సంబంధిత గ్రామ ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించగా వివిధ విభాగాల వైద్యులు పరీక్షించారు.ఈ శిబిరంలో 14 మంది స్పెషలిస్ట్ వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి డాక్టర్లు సూపర్వైజర్లు,ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ ఆఫీసర్లు , రేడియోగ్రాఫర్లు, పారామెడికల్ సిబ్బంది , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మొత్తం (75)మందిలపాల్గొన్నారు. అలాగే ప్రజలకు వివిధ ఆరోగ్య అంశాల పట్ల, ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికి బీపీ తో పాటు అవసరమైన వారికి షుగర్ , హిమోగ్లోబిన్ పరీక్షలను అక్కడే నిర్వహించగా ఇతర ల్యాబ్ పరీక్షలకు నమూనాలు సేకరించి తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ లో పరీక్షల నిమిత్తం పంపించారు.



ప్రత్యేకంగా మొబైల్ ఎక్రే , ఈసీజి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని , స్థానికంగా అందుతున్న వైద్యంతో పాటు, స్పెషలిస్ట్ వైద్య సేవలు అవసరం ఉండి పనుల ఒత్తిడి వల్ల అలాగే వైద్య పరీక్షలకుటెస్టులకు అదనంగా డబ్బులు వెచ్చించలేక పట్టణాలకు వెళ్లలేక పోతున్న వారి కోసం మండల కేంద్రంలో వారికి అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినట్లు తెలియజేశారు.ఈ శిబిరంలో (310)మందికి ఒక్కరికి దాదాపుగా 1800 రూపాయల విలువైన ల్యాబ్ పరీక్షలు చేయడం జరిగింది అన్నారు.5 లక్షల పైగా విలువచేసే మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. డి ఎం హెచ్ ఓ విజ్ఞప్తి మేరకుజిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మృత్యుంజయ రెడ్డి దాదాపుగా ఒక లక్షరూపాయల విలువైన మందులు అందించడం జరిగిందని అన్నారు.మొత్తం వైద్య శిబిరంలో (863) మంది ప్రజలు వైద్య సేవలు అందుకోగా అందులో జనరల్ మెడిసిన్ (284) ఎముకలవైద్యానికి సంబంధించి (143)పిల్లలకు సంబంధించిన సమస్యలు (93)చర్మవ్యాధి సమస్యలు (44)చెవి ముక్కు గొంతు సంబంధిత సమస్యలు (49)జనరల్ సర్జరీ (26)స్త్రీలకు సంబంధించిన సమస్యలు(34)కంటి సమస్యలకు (190)మందికి చికిత్స అందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే మరింత మెరుగైన పరీక్షలు చికిత్స నిమిత్తం (12 ) మందిని ఎంజీఎం ఆసుపత్రి, జిఎంహెచ్ లకు (18) క్యాటరాక్ట్ ఆపరేషన్ నిమిత్తంలరిఫర్ చేయడం జరిగింది(89 )ఎక్స్ రే,(40) ఈసీజీ పరీక్షలు. లాబ్ పరీక్షలు (310)నిర్వహించడం జరిగిందని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య తెలియజేశారు.దృష్టి లోపాలున్న (54) మంది కి పెద్ది వసంత ఫౌండేషన్ ద్వారా అద్దాలు అందజేయడం. జరుగుతుందని శ్రీ పెద్ది వెంకటనారాయణ గౌడ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య, స్థానిక సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఉప సర్పంచ్ కే.మమత, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, వంగర సర్పంచ్ గజ్జల సృజన రమేష్, ఎర్రబెల్లి సర్పంచ్ కాలేరు శ్రవణ్, విశ్వనాథ కాలనీ సర్పంచ్ కస్తూరి సుధాకర్, ధర్మారం సర్పంచి గోపగోని తిరుపతి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, స్థానిక తహసిల్దార్ రాజేష్ ఎంపీడీవో వీరేశం ,జనగామ నుండి డాక్టర్ సంజీవయ్య,. డాక్టర్ హైమావతి డాక్టర్ సుప్రియ ,డాక్టర్ శ్వేత డాక్టర్ మానస్ , డాక్టర్ ఉదయ్. డాక్టర్ సుష్మ డాక్టర్ ప్రశాంత్ ,,డాక్టర్ వర్షిణి, ముల్కనూరు, వంగర ఎల్కతుర్తివైద్యాధికారులు డాక్టర్ స్వప్న ,డాక్టర్ రెహమాన్ ,డాక్టర్ రాజశేఖర్ , డాక్టర్ భార్గవ్ డాక్టర్ సురేష్,, పల్లెదవ ఖానా వైద్యాధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ రెహమాన్ ,డెమో వి అశోక్ రెడ్డి, హెచ్ ఈ ఓ రాజేశ్వర్ రెడ్డి మోహన్,అధికారులు పాల్గొన్నారు.

## ఆవుకు అంతక్రియలు చేయించిన 12వ వార్డు కౌన్సిలర్



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని12వ వార్డు సబ్ స్టేషన్ పరిధిలో ఒక ఆవు 2రోజుల క్రితం మరణించింది.అయితే ఆవు చనిపోయి 2రోజులు అవుతున్నా ఎవరు పట్టించుక పోవడంతో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ధరావత్ తిరుమల వాసు వెంటనే అరగంటలోపు తన స్వంత ఖర్చులతో జెసిబి తెప్పించి ఆవుకు అంతక్రియలు చేయించారు.చనిపోయిన ఆవు గురించి తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఖననం చేయించిన కౌన్సిలర్ కు స్థానిక ప్రజలు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

### అత్యంత వైభవంగా రథోత్సవం

## ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ పైడిపాల రఘుచందర్... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(లోకల్ గైడ్ న్యూస్):దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ మెట్టుగుట్ట పై గల శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి దేవస్థానం, మడికొండ, కాజీపేట మం., హనుమకొండ జిల్లా నందు మహాశివరాత్రి 2026 ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన శనివారం రోజున సాయంత్రం రథాంగ పూజ నిర్వహించి, శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులను రథంలో మడికొండలో వివిధ కళాబృందాల(కేరళ వాయిద్యం, కాళికామాత, మహిళా కోలాటం)చే అత్యంత వైభవంగా రథోత్సవం ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ పైడిపాల రఘుచందర్ ప్రారంభించగా ఆలయ అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ ,విష్ణు వర్ధనాచార్యులు , సత్యనారాయణ శర్మ , ఉత్సవ కమిటీ సభ్యులు బైరి రాజు , రొడ్డ దయాకర్ , దండిగం శ్రీనివాస్, వస్కుల ఉమ , మాడిశెట్టి జ్ఞానేశ్వరి, బోగి కేదారి , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు రాజకుమార్, రామ్ మోహన్, రాజబాబు , మడికొండ పోలీస్ సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మెట్టుగుట్ట ఆలయకార్యనిర్వహణాధికారి తెలిపారు.

## సేవాలాల్ మార్గమే మన మార్గం కావాలి: పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి21(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా గిరిజన భవన్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ముందుగా కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యే నాయిని.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప తాత్వికవేత్త, సామాజిక సంస్కర్త, గోర్ బంజారా జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. నాటి హైదరాబాద్ రాజ్యంలో బంజారాల వర్తక వ్యాపారాలకు స్వేచ్ఛ కల్పించాలని, పశువుల మేతకు ఎలాంటి అడ్డంకులు లేకుండా జీవించే హక్కు కల్పించాలని సేవాలాల్ మహారాజ్ కోరిన విషయాన్ని వివరించారు. ఆయన విజ్ఞప్తిపై నిజాం రాజు బంజారా హిల్స్ ప్రాంతాన్ని ఇనాం గా ఇచ్చి, స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రమేష్ రాథోడ్, జిల్లా అభివృద్ధి అధికారి ప్రేమలత, వి.ఎన్. నాయక్, జై సింగ్ రాథోడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశ్వీరదించిన ఝూన్సీ రాజేందర్ రెడ్డి



పత్తేపురం పట్టణంలోని (లోకల్ గైడ్)కళ్యాణ లక్ష్మి గార్డెన్‌లో ఈరోజు చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు ఉప్పలయ్యధనమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు ధర్మారపు ప్రశాంత్ కుమార్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి హనుమండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుటుంబ బంధాలు సమాజానికి బలమైన పునాది అని, నూతన దంపతులు ఆనందం, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. వధూవరుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు అభినందనలు తెలిపారు. వేడుక సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో కొనసాగింది.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వెంటనే నిర్వహించాలి...

### బిఆర్ఎస్ నేతల డిమాండ్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కమిషనర్ ను కలిసి వారు వినతిపత్రం సమర్పించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22వార్డులకు గాను బిఆర్ఎస్,సిపిఐ పొత్తులో 14సీట్లు కైవసం చేసుకున్నప్పటికీ,అధికార పార్టీ నాయకుల తీరు వల్ల ఎన్నికల ప్రక్రియ వాయిదా పడిందని వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.చెన్నూరు ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ అధికార అహంకారంతో వ్యవహరిస్తూ ప్రమాణ స్వీకారం,చైర్మన్ ఎన్నిక జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు,పలువురు బిఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని వివరించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల స్థానిక పాలన దెబ్బతినడమే కాకుండా,అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజల ప్రతినిధిత్వ హక్కులు కోల్పోతున్నారని వివరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద,నేతలు శంభీపూర్ రాజు,దాసోజు శ్రవణ్,మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ప్రతిమా సింగ్ శుక్రవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే హోదాలో విధులు నిర్వహించిన ఆమె ప్రసూతి సెలవులపై వెళ్లిన విషయం తెలిసిందే. సెలవులు పూర్తిచేసుకుని 2026 ఫిబ్రవరి 20 శుక్రవారం నాడు ఆమె మళ్లీ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్ వంటి స్థానిక సంస్థల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల సమన్వయం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బాధ్యతలలో కీలక భాగం. ప్రతిమా సింగ్ తిరిగి బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక సంస్థల అభివృద్ధి పనులకు మరింత వేగం అందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో సమర్థవంతమైన చర్యలు తీసుకునే దిశగా కట్టుబడి పనిచేస్తానని ప్రతిమా సింగ్ పేర్కొన్నట్లు సమాచారం.

# రంగారెడ్డి కలెక్టరేట్ లో యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా కొనసాగనుంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తవడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లావాసులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని కలెక్టర్ సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నైతిక విజయం సాధించింది -నారాయణ




వనపర్తి టౌన్,ఫిబ్రవరి 21(లోకల్ గ్రేడ్ ): వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నైతిక విజయం సాధించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ పేర్కొన్నారు. సోమవారం వనపర్తిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు.మున్సిపల్ఎన్నికల్లో పట్టణ ఓటర్లు కమలం గుర్తుపై పెద్ద ఎత్తున ఓటు వేసి ఆశీర్వదించారని, 33 వార్డుల్లో పార్టీ అభ్యర్థులను నిలబెట్టామని తెలిపారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు 31 వార్డులకు మాత్రమే పరిమితమయ్యాయని చెప్పారు.17వ వార్డులో డి.నిర్మల నారాయణ 260 ఓట్ల మెజారిటీతో, 26వ వార్డులో ఎం.విజయసాగర్ 34 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కొన్ని వార్డుల్లో పార్టీకి అనుకూల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, ప్రత్యర్థి పార్టీలు ఓటర్లపై ప్రభావం చూపేందుకు చర్యలు తీసుకున్నాయని ఆరోపించారు. ఓటుకు రూ.4,000 నుండి రూ.8,000 వరకు పంపిణీ చేశారని, అభివృద్ధి పనులు నిలిపివేస్తామని బెదిరింపులు చేసినట్లు పేర్కొన్నారు.4, 13, 24, 28, 29, 32 వార్డుల్లో స్వల్ప తేడాతో పార్టీ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. అయినప్పటికీ, ఓటమితో నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఇతర పార్టీల అసమ్మతి కౌన్సిలర్లు బీజేపీలో చేరాలనుకుంటే స్వాగతం పలుకుతామని తెలిపారు.రాబోయే రెండు నెలల్లో పట్టణం,నియోజకవర్గ స్థాయిలో పెద్దఎత్తున పార్టీలో చేరికలు జరగనున్నాయని, 2029 శాసనసభ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, 26వ వార్డు కౌన్సిలర్ ఎం.విజయసాగర్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆగపోగు కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం:లోకల్ గైడ్ :స్టేట్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాల్ బ్యాట్మెంటన్, ఆర్చరీ క్రీడలకు సంబంధించి జిల్లాలలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన క్రీడాకారులు నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మీట్ లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో స్టేట్ మీట్ లో పాల్గొనాలని, గెలుపోటములు మన చేతులలో ఉండవని, మన చేతిలో ఉన్నంత వరకు ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి సీఎం పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచి




ఖమ్మం కు పేరుతేవాలని మేయర్ తెలిపారు.అనంతరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలలో విజేతలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మెడల్స్, సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు. క్రీడా జెండాను ఎగురవేసి ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు బాల్ బాడ్మింటన్ కలెక్టర్ ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టి. సునీల్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్ట శంకరయ్య, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. సురేష్, కార్యదర్శి బి. శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ కె. నవీన్, బ్లూమింగ్ మిందాస్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి క్రిస్టోఫర్, ఎస్ జీఎఫ్ కార్యదర్శి రామారావు, సంయుక్త కార్యదర్శి ఆదర్శ్, చిన్ని, క్రీడాకారులు భూక్యా ఉమ, ఉపేందర్, భూక్యా గోపి, శశికళ, బయ్య నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ

**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(లోకల్ గైడ్ న్యూస్): బాలల హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు.రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ , విద్యా, వైద్యారోగ్య, కార్మిక, పోలీస్ శాఖల అధికారులు, బాలల న్యాయ మండలి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున కమిషన్ సందర్శనలో అనేక సమస్యలు గుర్తించామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని, హనుమకొండ, వరంగల్ డీఈవోలు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, ఇమ్యూనైజేషన్ స్టేటస్ వివరాలను అందించాలని హనుమకొండ డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేసే కుటుంబాలను ముందుగానే గుర్తించి వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాలపై నివేదికను అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారులకు తెలియజేశారు. త్వరలో బాల్య వివాహ నిషేధ చట్టంపై, బాల్య వివాహాల నిర్మూలనపై, పోక్సో చట్టం పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో బాలల కోసం ప్రత్యేకంగా స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా వారి మానసిక వికాస స్థాయిలను గుర్తించి అవసరమైన వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు బృందాలుగా మూడు జిల్లాల్లో పర్యటించిన సందర్భంగా వారు గుర్తించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. బాలల పరిరక్షణ కమిటీ ఛైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యులు మరిపల్లి చందన, బండి అపర్ణ, కంచర్ల వందన గౌడ్, వచన్ కుమార్, ప్రేమలత అగర్వాల్, డీఆర్వో వైవీ గణేష్, ఆర్డీడీ ఝాన్సీ లక్ష్మీ బాయి , జిల్లా సంక్షేమ అధికారులు విశ్వజ, మల్లీశ్వరి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, అడిషనల్ డీసీపీ ఎన్ రవి, భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ లు అనిల్ చందర్ రావు, వసుధ, బాలల న్యాయ మండలి సభ్యులు డాక్టర్ కే గోపికా రాణి, ఎం సుభాష్, ఇంచార్జి డిసిపివోలు ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, జి తిరుపతి, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలపడమే సీఎం లక్ష్యం ఎమ్మెల్యే



వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 21 (లోకల్ గ్రేడ్) తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 'సి.ఎం. కప్ 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా' టోర్నమెంట్‌ను శని వారం అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర మరియు క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు క్రమశిక్షణతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ అందరినీ ఆకట్టుకుంది.ఈ టోర్నమెంట్‌లో హన్మకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఖమ్మం, మంచిర్యాల, ములుగు, మేడ్చల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వరంగల్ మరియు ఆతిథ్య వనపర్తి సహా పలు జిల్లాల జట్లు పాల్గొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 మందికి పైగా మహిళా పురుష క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభను చాటుకోనున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ప్రజా ప్రభుత్వ హయాంలో క్రీడలకు బడ్జెట్లో రూ. 700 కోట్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనం అని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల కోసం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు మెస్ చార్జీలను కూడా ప్రజా ప్రభుత్వంలో పెంచినట్లు గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు దేశానికి పేరు తెచ్చే విధంగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడల పై దృష్టి సాదించి ఉన్నతంగా రాణించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా వనపర్తి లోనే చదువుకొని ఇక్కడే ఆటలు ఆడుకున్నారని, ఆయన స్వయంగా క్రీడాకారుడని విద్యార్థులకు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడమే ఈ సి.ఎం. కప్ క్రీడల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సెపక్ తక్రా అనేది చాలా ఆసక్తికరమైన క్రీడ అని తెలిపారు. ఈ క్రీడలో బాగా రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రారంభమైన సెపక్తక్రా మ్యాచ్ ను ముఖ్య అతిథులు తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన హరిప్రసాద్ అనే యువకుడిని కూడా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సెపక్తక్రా రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**గ్రామాలలో సర్పంచ్ లు సుపరిపాలన అందించాలి**

**ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు**

**డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం:లోకల్ గైడ్ :గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త



సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు.గ్రామాలలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులు ఎలా ఖర్చు చేయాలో పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ పాలక వర్గం సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామాలలో పన్ను వసూలుపై సర్పంచ్ శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పన్ను కట్టేలా ప్రజలను ప్రోత్సహించాలని, పన్ను ఎగవేత ఎట్టి పరిస్థితుల్లో సహించ వద్దని, పాత పన్ను బకాయిలు కూడా వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రాంబాబు, అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499